


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 23 జనవరి 2025 15 పేజీలు





## అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు

# ప్రభుత్వ పథకాలు



- రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ
- ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- పంట వేసినా, వేయకున్నా రైతు భరోసా
- భూమిలేని కూలీకి 12,000
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి, రుద్రంగి**

అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు రుద్రంగి అందుతాయని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో బుధవారం గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగు ముందుకు వేసిందని అన్నారు. ఎంతమందికి అర్హత ఉంటే అంతమందికీ రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. పెళ్లయిన వారికి విడిగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల మార్పు చేర్పులు అన్ని పూర్తి (మిగతా 2లో)







## పత్రికా రంగంలో

# 'సూర్య దినపత్రిక' ప్రత్యేకం

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### - సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సూర్య వార్తా దినపత్రిక-2025 క్యాలెండర్ ను బుధవారం ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా "సూర్య" దిన పత్రిక ఆర్ సి ఇంచార్జి మహమ్మద్ రఫీక్ కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పత్రికా రంగంలో 'సూర్య దినపత్రిక' ప్రత్యేకమైందని ప్రశంసించారు. ప్రజా సమస్యలపై "సూర్య" దినపత్రిక అందిస్తున్న వార్తా కథనాలు అభినందనీయమని కొనియాడారు. పాత్రికేయులు నిజాలను నిర్భయంగా కథనాల రూపంలో బహిర్గతం చేయాలని, ప్రజలను చైతన్య (మిగతా 2లో)



# క్షేత్రస్థాయి సర్వేతో అర్హుల ఎంపిక

### - సంక్షేమ పథకాల కోసం గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే జరిపి అర్హులైన నిరుపేదలను సంక్షేమ పథకాలకు ఎంపిక చేస్తారని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలో బుధవారం జిల్లా (మిగతా 2లో)




# అభివృద్ధి సంక్షేమ ఫలాలు కాంగ్రెస్తోనే సాధ్యం

### - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అభివృద్ధి సంక్షేమ ఫలాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని 10, 22, 34 వార్డుల్లో సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక సభల్లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్ వన్ గా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఈనెల 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం అర్హులైన (మిగతా 2లో)



# అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకూ ప్రభుత్వ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని అన్నారు. గతంలో మీసేవ, ప్రజావాణి, సర్వేలలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిశీలిస్తామని, అర్హత ఉన్న వారందరికీ కార్డు ఇస్తామని అన్నారు. గ్రామ సభల్లో ప్రకటించిన జాబితాలో పేర్లు లేకున్నా అదే సభలో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. 2014లో 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే గత పది సంవత్సరాలలో కేవలం 40,000 మందికి మాత్రమే రేషన్ కార్డు ఇచ్చారని తెలిపారు.ప్రస్తుతం ఈ ప్రభుత్వం 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తుందని అన్నారు. అందరికీ రేషన్ కార్డు అందిన తర్వాత ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. అర్హత ఉన్న వాళ్లందరికీ ఇల్లు కట్టించే ప్రక్రియ చేపట్టామని, ఇండ్ల మంజూరు జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. స్వంతస్థలం ఉన్నవారు ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నామని, ఎస్సీ ఎస్టీలకు మరో లక్ష అదనంగా ఇస్తామని తెలిపారు.సాగు చేసేందుకు యోగ్యంగా ఉన్న ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12000 రైతు భరోసా ఇవ్వబోతున్నామని తెలిపారు. పంట వేసినా వేయకున్నా వ్యవసాయానికి ముఖ్యంగా ఉంటే రైతు భరోసా అందుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి 12,000 అందజేస్తున్నామని అన్నారు. ఈ స్థాయిలో ఇన్ని ప్రభుత్వ పథకాలు ఒకేసారి అమలు చేయడం చరిత్రలో ఎక్కడా లేదని తెలిపారు. మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో ప్రజా పాలన సమయంలో దరఖాస్తు ఫారం సరిగ్గా నింపకపోవడం వల్ల ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామసభ పూర్తయిన తర్వాత కూడా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వవచ్చని అన్నారు. అన్ని దరఖాస్తులు పరిశీలిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

## అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు సంక్షేమ పథకాల అమలు

సూర్య రుద్రంగి

రాష్ట్రంలోనే చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.బుధవారం రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు, రైతులకు, రైతు కూలీలకు, నిరుద్యోగులకు , పేదలకు ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం స్వతంత్ర భారతదేశంలో మేలు చేయలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సుమారు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, గత 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఈ స్థాయిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కేవలం 40 వేల కార్డులు మాత్రం అందించారని అన్నారు. జనవరి 26 నాడు ప్రారంభించి రాష్ట్రంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు వచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తు చేసిన, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసినా, గ్రామ సభలలో దరఖాస్తు ఇచ్చిన విచారించి అర్హత మేరకు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు.గ్రామ సభలో ప్రకటించే ప్రాథమిక జాబితాలో పేరు లేని పక్షంలో దరఖాస్తు సమర్పిస్తే అర్హతను పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, గ్రామ సభలలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని కోరారు. జనవరి 26 నుంచి ప్రారంభించి అర్హత ప్రకారం రేషన్ కార్డులను అందరికీ జారీ చేస్తామని అన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రుద్రంగి గ్రామ ప్రజలు తమ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించాలని చేసిన కృషి ఫలితంగా తాను నేడు ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. 43 వేల 100 ఎకరాలకు సాగు నీరు అందించే సూరమ్మ ప్రాజెక్టు ను మొదటి ప్రాధాన్యత లో పెట్టామని, ఈ పనులను త్వరలో ప్రారంభం అయ్యేలా చూడాలని ఆయన మంత్రిని విజ్ఞప్తి చేశారు. రుద్రంగి మండలం మానాల లో పాత చెరువు కొత్త చెరువుకు లిఫ్ట్ అందించే త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు ఉండవని , మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందించారు. ప్యాకేజీ 9 లో మలక్ పేట్ రిజర్వాయర్ లో టీఎంసి నీళ్లు నింపామని, 25 కోట్లు విడుదల చేస్తే అప్పర్ మానేరు కు నీళ్లు తీసుకుని వెళ్లవచ్చని , ఈ నిధులను ప్రాధాన్యత క్రమంలో విడుదల చేయాలని ప్రభుత్వ విప్ కోరారు. వేములవాడ, తిప్పా పూర్, కథలాపూర్ బస్టాండ్ ఆధునికరణ కు నిధులు మంజూరు చేయాలని రవాణా శాఖ మంత్రిని కోరారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఏడీ మైన్స్ క్రాంతి కుమార్, కో ఆపరేటివ్ చైర్మన్ మోహన్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ ఫలాలు కాంగ్రెస్తోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

లబ్ధిదారులను ఎంపిక చేసి గ్రామ, వార్డు సభలలో జాబితాను అందరి సమక్షంలో ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు. ఎన్నికలలో ఇచ్చిన విధంగా అన్ని హామీలను తప్పకుండా అమలు చేసి తీరుతామని అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డుతో పాటు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే చూసి ఓర్వలేక విమర్శలు చేయడం విడ్డూరమని అన్నారు. పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని అర్హులైన వారి పేరు ఇప్పుడు ప్రకటించిన జాబితాలో లేకపోతే ఆందోళన చెందవద్దని మరల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆర్డీఓ గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసిల్దార్ రాజ్ కుమార్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, పెద్దపల్లి విండో ఛైర్మన్ నర్సింహా రెడ్డి, కౌన్సిలరులు నూగిల్ల మల్లయ్య, ఉప్పు స్వరూప రాజు, నూర్జహాన్, భూతగడ్డ సంపత్, అమరేష్, శ్రీమాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలుసూర్య పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి సర్వేతో అర్హుల ఎంపిక.

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అర్హులైన పేదవారికి ఏర్పాటు చేసిన గ్రామసభల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామ సభలలో 4 పథకాలకు ద్వారా ఎంపిక చేయబడిన అర్హుల జాబితా గ్రామ సభలు అర్హుల పేర్లను ప్రవేశపెట్టారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నాలుగు పథకాల ద్వారా అధికారులందరూ క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులను జాబితా ఈరోజు గ్రామసభలో ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. గ్రామసభ ఆమోదంతో అర్హత పొందిన వారికి ఈ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా లిస్టులో గ్రామంలో పేర్లు రాని వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని . కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసాలు పథకాలు గ్రామసభలు ద్వారా ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. జనవరి 26 నుండి ఈ పథకాలు ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతినిరుపేదలకు ప్రతి పథకాన్ని అందజేస్తుందని అధికారులందరూ క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించి ప్రతి పథకానికి వర్తింపజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులకు ఘన స్వాగతం పలికిన వెలిచాల రాజేందర్ రావు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కరీంనగర్ లోని హెలిప్యాడ్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఘన స్వాగతం పలికారు. మంత్రులను శాలువాలతో సత్కరించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో జరిగిన గ్రామసభకు మంత్రులతోపాటు రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 26వ తేదీ నుంచి నాలుగు పథకాలను ఏకకాలంలో అమలుకు శ్రీకారం చుట్టబోతున్నారని పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదని తెలిపారు. నాడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని చెప్పారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. దీంతోపాటు రైతులకు ఏటా 12 వేల రూపాయలను రైతు భరోసా కింద అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వెలిచాల రాజేందర్ రావ్ సూచించారు. అర్హులైన పేదలందరికీ పథకాలు అందుతాయని పేర్కొన్నారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి స్వాగతం పలికిన ఉప్పరి అజయ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి నల్లమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డికి, 53వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పరి అజయ్ జిల్లా స్పోర్ట్స్ స్కూల్లోని హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి ఉప్పరి అజయ్, జిల్లా ఇన్చార్జ్ మంత్రికి ఘనంగా సన్మానించారు. అనంతరం రేణికుంట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించే ఉద్దేశం గా అంకురార్పణ చేసింది అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, అత్యధికంగా గెలిపించాలని కోరారు.



## పత్రికా రంగంలో 'సూర్య దినపత్రిక' ప్రత్యేకం

(మొదటి పేజీ తరువాయి)

పరచాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ, సమాజ శ్రేయస్సును పాటుపడాలన్నారు. ప్రభుత్వ పథకాలు చేరేలా సమాచారం చేరవేయలన్నారు. ప్రభుత్వాలు, ప్రజలకు వారధిగా నిలుస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నవ సమాజ నిర్మాణం కు కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్ సి ఇంచార్జి రఫిక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సయ్యద్ అలీ వివిధ పత్రికల పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం

సూర్య, హుజురాబాద్



సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి ఎస్సీ బస్తీలలో భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇప్పల నర్సింగాపూర్, గాంధీనగర్ లలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. రాజ్యాంగ%కి% గొప్పతనాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, కార్యక్రమ కో ఆర్డినేటర్ బొరగాల సారయ్య, కొలిపాక శ్రీనివాస్, బొడ్డు మహేష్, పోతుల సంజీవ్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, యాళ్ల సంజీవరెడ్డి, పడారి కొమురయ్య, దండ సమ్మి రెడ్డి, తాళ్లపల్లి హరీష్, మొలుగూరి రాజు, హృతిక్, పల్లె వీరయ్య, దండ సమ్మిరెడ్డి, అనిల్, గూడూరి రామ్ రెడ్డి, గూడూరు మల్లారెడ్డి, బొరగాల అజయ్, మాడుగుల అజయ్, కుమ్మరి సంపత్, కలగోని సంపత్, గంధం అనిల్, పర్థం రాము, సాయి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 23 జనవరి 2025 3


# మానసిక ఉల్లాసంకు క్రీడలు దోహదం

## - జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి - న్యాయవాదులకు క్రీడా పోటీలు

**సూర్య వేములవాడ**

మానసిక ఉల్లాసంకు క్రీడలు దోహదం చేస్తాయని జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి అన్నారు. వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న చెస్, షటిల్, క్యారం, క్రికెట్ క్రీడలను బుధవారం జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సహజమని, ఓడిన గెలిచిన స్పోర్టివ్‌గా తీసుకోవాలని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ న్యాయవాదులు ఎప్పుడూ కేసులతో నిరంతరం



పోటీ పడుతుంటారని, వారికి క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని అందించే ఉద్దేశంతో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో కోర్టుకు వచ్చే కక్షిదారులు, న్యాయవాదులు కూర్చునే విధంగా సిమెంట్ బెంచీలను అందించిన దాత న్యాయవాది జలపతి రెడ్డిని బార్ అసోసియేషన్ హాల్లో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ సివిల్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, ప్రతాప సంతోష్, రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, వేముల సుధాకర్ రెడ్డి, కోళ్ల శ్రీనివాస్, గడ్డ సత్యనారాయణ రెడ్డి, పర్లపెల్లి అంజయ్య, కటకం జనార్ధన్, పురుషోత్తం, గొంటి శంకర్, నాగుల సంపత్ కుమార్, నవీన్, ప్రభాకర్, రాజు, మహేందర్, తదితరులున్నారు.

# ప్రయాణికుల భద్రత కోసం అభయ యాప్

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - 800 ఆటోలకు అభయ ఆప్ క్యూఆర్ కోడ్

## - ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు డ్రైవర్లు భరోసా కల్పించాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అభయ ఆప్‌ను అన్ని ప్యాసింజర్ వాహనాలకు అనుసంధానిస్తున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. అభయ ఆప్ సేఫ్ మై ఆటో కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లాలోని ఎనిమిది వందల ఆటోలకు క్యూఆర్ కోడ్ లను అమర్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రయాణికుల సురక్షిత ప్రయాణం,భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మొదటి దశలో నాలుగువేల ప్యాసింజర్ వాహనాలను అభయ ఆప్‌తో అనుసంధానం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రెండవ దశలో భాగంగా 800 వాహనాలకు అభయ యాప్ క్యూఆర్ కోడ్ ని అనుసంధానం చేయడంతో పాటు, అభయ యాప్‌తో వాహనాల డ్రైవర్లకు లక్ష రూపాయల ప్రమాద బీమాను కల్పిస్తున్నామని వెల్లడించారు. ప్రయాణికులు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో సురక్షితంగాలేమని భావించే పరిస్థితి ఎదురైతే ఆటోకి ముద్రించిన క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలని, స్కాన్ చేయగానే వెంటనే డ్రైవర్




ఫోటో, వివరాలతో పాటుగా వాహనానికి సంబంధించిన వివరాలు యాప్‌లో కనబడతాయని ఎస్పీ తెలిపారు. స్కాన్ చేసిన వ్యక్తి ఫోన్ నెంబర్ యాప్‌లో నమోదు చేయగానే ఎమర్జెన్సీ కాల్, ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు.ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కి వెళ్తుందని, ఆటోలో ఎక్కినప్పటి నుండి దిగేంతవరకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సమీపంలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకొని రక్షణ చర్యలు తీసుకుంటారని ఎస్పీ వివరించారు.ఆటోలో ఎక్కిన మహిళా ప్యాసింజర్లు ఆటో ఎక్కే ముందు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలన్న ఎస్పీ, ఆటోలో ఏదైనా విలువైన వస్తువులు మరిచిపోతే వెంటనే ఆటోను ట్రేస్ అవుట్ చేసి అప్పగించడానికి వీలుంటుందన్నారు. గతంలో ఆటో డ్రైవర్ ఏదైనా పోలీస్ కేసులో ఇన్వాల్వ్మెంట్ అయి ఉంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే దిస్ ఆటో నాట్ సేఫ్ అనే రెడ్ సిగ్నల్ వస్తుందని, ఇది ప్రయాణికులకు సేఫ్ జర్నీ చేయడానికి చాలా ఉపయోగపడుతుందని ఎస్పీ తెలిపారు.ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించినా, ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్,హిట్ అండ్ రన్ చేసినా ఈ ఆప్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చని, ప్రయాణికులు కూడా ప్రయాణిస్తున్న వాహనానికి రేటింగ్ ఇవ్వవచ్చని అన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ లు రాజు, రమేష్, అభయ యాప్ సృష్టికర్త అభిచరన్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## రేవంత్, పొన్నం, ఆది చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసా పథకాలను ప్రవేశపెట్టడంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరి కూడా ఇందిరమ్మ ఇల్లు గాని, రేషన్ కార్డులు గాని ఇవ్వని ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని గుర్తుచేశారు. కాంగ్రెస్



ప్రభుత్వం 13 నెలల్లో ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అందాలని గొప్ప నిర్ణయం తీసుకోవడం జరిగిందని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందే విధంగా స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే, ప్రతి పథకం పేదవాడికి అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమాన్ని కోరుకున్న ప్రభుత్వమని చాటి చెప్పారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి ప్రతి ఒక్కరిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, బత్తిని ఎల్లా గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం, బొడ్డు రాములు, మైనార్టీ సెల్ ఆదిల్ పాషా, ఎడపల్లి అనిల్, దానే కొమురయ్య, చిలుక ప్రభాకర్, హరినందన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశీల శేఖర్ నరేష్, చింతలపూడి రాజు, నరసయ్య ఎల్లయ్య, శ్రీకాంత్ రాజు, రమణారెడ్డి, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుకార్లు వదంతులు నమ్మవద్దు

**- ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్**

**సూర్య గంభీరావుపేట**

పుకార్లు వదంతులు మండల ప్రజలు ఎవరు నమ్మకూడదని బుధవారం ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. సామాజిక



మాధ్యమాలలో అనుచిత వ్యాఖ్యలు పోస్ట్ చేసిన ఇతర వర్గాల మనోభావాలను దెబ్బతీసేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం దేశాయిపేట ముచ్చర్ల రాజేశ్వరరావు కాలనీ దమ్మన్నపేట శ్రీ గాద గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా పథకాలు రేషన్ కార్డులు అర్హులందరికీ అందుతాయని ఎవరు ఆందోళన చెందవద్దని అధికారులు గ్రామ సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భూపతి, ఎంపీడీవో రాజేందర్, ఎంపీఓ రాజేశ్వర్, డిప్యూటీ తాసిల్దార్ అపర్ణ రెడ్డి, ఏపీఓ అరుణ,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్లలోని నారాయణ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు, తల్లిదండ్రులు పలు రకాల వంట పదార్థాలను తయారు చేసుకొని పాఠశాలకు తీసుకొచ్చి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకటరమణా రెడ్డి,ఏజీఎం చైతన్య రావు, ప్రిన్సిపాల్ జిమెల్,ఏవో రాజేశం,అకాడమిక్ డీన్ మహేష్,వైస్ ప్రిన్సిపాల్ చైతన్య,రుచిత, తల్లి దండ్రులు,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీ టు పీజీ విద్యాలయం నేమ్ బోర్డులపై నిర్లక్ష్యం

**- అక్షరాలు మలిగిపోయిన పట్టింపు లేని విద్యాధికారులు?**

**సూర్య గంభీరావుపేట**



తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా పలకతో వచ్చి పట్టాతో వెళ్లే విధంగా కేజీ టు పీజీ విద్యాలయాన్ని గంభీరావుపేట మండల కేంద్రంలో నెలకొల్పారు. ఇక్కడి ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతులతో ఏర్పాటు చేశారు. కానీ విద్యాలయంపై పర్యవేక్షణ కరువైంది. కేజీ టు పీజీ విద్యా సంస్థల నేమ్ బోర్డు, లైబ్రరీ నేమ్ బోర్డులో నుండి కొన్ని అక్షరాలు చాలా రోజుల క్రితం మలిగిపోయాయి. ఇప్పటికైనా కేజీ టు పీజీ విద్యాలయంపై నిర్లక్ష్యం విడి ఉన్నతాధికారులు స్పందించి నేమ్ బోర్డులపై అక్షరాలను సరిచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బోయినపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**- ప్రిన్సిపాల్ రఘునాథ్**

**సూర్య బోయినపల్లి**



ఇటీవల ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఇంగ్లీష్ ఒలింపియా డ్, జెడ్ పి హెచ్ ఎస్ గీత నగర్ సిరిసిల్లలో జరిగిన జిల్లా స్థాయి పోటీలో బోయినపల్లి మోడల్ స్కూల్ కు చెందిన 9 వ తరగతి చదువుతున్న కె.లహరి ద్వితీయ బహుమతిలో భాగంగా మెమెంటో తో పాటు 500 రూపాయలు నగదు బహుమతి ఇవ్వ డం జరిగింది.అంతే కాకుండా రాష్ట్ర స్థాయి పోటీలకు కూడా ఎంపికైన సందర్భంగా ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్, ఇంగ్లీష్ టీచర్స్ కాటుకం రాజు, తిరుమల్, సిబ్బంది అభినందనలు తెలియచేయడం జరిగింది.

## వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ ఓల్డ్ హైస్కూల్లో చదువుకునే పిల్లలకి 9వ తరగతి పదవ తరగతి పిల్లలకి పానుగంటి కనిష్క్ సహకారంతో పుట్టినరోజు సందర్భంగా వారి యొక్క అవసరాల నిమిత్తం పిల్లలకి జామెంట్రీ బాక్స్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.ఈ ప్రోగ్రాంలో స్కూల్ హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, పాల్గొనడం జరిగింది.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
గురువారం 23 జనవరి 2025


# కొడిమ్యాలలో గందరగోళంగా గ్రామసభ

## - దరఖాస్తులు మాయమయ్యాయని గ్రామస్థుల అగ్రహం - ఆలస్యంగా గ్రామసభ

**సూర్య కొడిమ్యాల**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభ జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో బుధవారం గందరగోళంగా మారింది. ప్రత్యేక ఆధికారి తహసిల్దార్ రమేష్ ఆద్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. రైతు భరోస ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోస రేషన్ కార్డుల్లో పేరు లేని పేరు రానివారు అగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు పట్టించుకోలేదని తమకు లబ్ధి చేకూరడం లేదని ప్రజలు ఆరోపించారు. ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు చెత్తబుట్టలో పడేసారని ఎన్నిసార్లు దరఖాస్తు



చేసిన తమ సమస్యలు తీరడం లేదని గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రమేష్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికను మరొకసారి క్రాస్ వెరిఫికేషన్ చేస్తామని నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేస్తామని తెలిపారు కాగా ఉదయం 8 గంటలకు ప్రారంభం కావలసిన గ్రామసభ 10 గంటలకు కూడా ప్రారంభం కాకపోవడంతో పెద్ద ఎత్తున ప్రజలు అధికారుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. లబ్ధిదారుల లిస్టులో పెద్ద ఎత్తున పేర్లు గల్లంత కావడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిక లిస్టు పూర్తయిన తర్వాతనే గ్రామ సభ ఏర్పాటు చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్న తన అప్లికేషన్ కనిపించడం లేదని గ్రామానికి చెందిన చిన్న దేవయ్య అనే వ్యక్తి గ్రామసభ మధ్యలోనే అధికారుల ముందు పడుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి వంశి, అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వామి వివేకానంద బాటలో నడవాలి

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల అర్బన్**

యువత స్వామి వివేకానంద బాటలో నడవాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల వివేకానంద మినీ స్టేడియంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివేకానంద విగ్రహ ప్రతిష్ఠ చాలా ఆనందదాయకం అన్నారు. మహానుభావులు విగ్రహాల ఏర్పాటుతో వారిని స్మరించుకోవడం, వారి ఆశయాలను స్ఫూర్తిగా యువత, పెద్దలు తీసుకుంటారు అని అన్నారు. వివేకానంద ఆశయాలను ప్రతి ఒక్కరూ అమలు చేయాలని ఆకాంక్షించారు. నేటి బాలలే



రేపటి పౌరులు అని, వివేకానంద స్వామి వారిని ఆదర్శంగా తీసుకోవాలి. పుస్తకాలను,ఆన్లైన్‌లో మంచి కార్యక్రమాలు తెలుసుకొని వాటిని అనుసరించాలని,మన దేశ సంస్కృతి సాంప్రదాయాలు నలువైపులా చాటి చెప్పాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మన్, కమిషనర్ చిరంజీవి, స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, డి వైట్క ఎస్ వొ రవి బాబు, డీ ఈ నాగేశ్వర్, కౌన్సిలర్లు జుంబర్తి రాజ్ కుమార్,గుర్రం రాము,దాసరి లావణ్య, పద్మావతి పవన్, బొద్ల జగదీష్,నాయకు చెట్పల్లి సుధాకర్, కొమురవెల్లి లక్ష్మి నారాయణ,స్వామి వివేకానంద సమితి సెక్రటరీ మ్యన మహేష్, టివి సూర్యం, నరేందర్ రావు, రామకృష్ణ, రాజు, సుధాకర్ రావు, గంగారాం, కత్రోజ్ గిరి, శరత్ రావు, రంగు మహేష్,రామకృష్ణ రెడ్డి, పోతునుక మహేష్, ఏనుగంటి రవి,క్రాంతి, చిట్ల మనోహర్, జంగిలీ శశి, సంకే మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా అరవింద్ పౌండేషన్

**సూర్య కోరుట్ల రూరల్**



బూత్ స్థాయి సభ్యుల కుటుంబాలకు అండగా అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్,ఈ మధ్యకాలంలో గృహ ప్రవేశాలు జరుపుకున్న పలువురు బూత్ స్థాయి సభ్యులకు మరియు ఆడపిల్లల పెండ్లిలు చేసినవారి కుటుంబ సభ్యులు కుపలు ఆరోగ్య సమస్యలకు గురైన వారికి ఎడీఎఫ్ వెల్ఫేర్ ద్వారా ఆర్థిక సహాయం 13 మంది భూత్ స్థాయి కార్యకర్తలుకు అందజేయబడింది. కోరుట్ల మండల భారతీయ జనతా పార్టీ తరపున నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం కన్వీనర్ సుఖేందర్ గౌడ్, మండల అధ్యక్షులు విజయ్ కుమార్, యూసుఫ్ నగర్ సర్పంచ్ తుకారాం గౌడ్, భూమనందం, లబ్ధిదారులు ఎల్లేశ్వరం ఆనంద్, ముక్కెర శివ పాల్గొన్నారు. ఇలాంటి ఫండ్ నిర్వహించడం గర్వించదగ్గ విషయం అని నాయకులు అభివర్ణించారు.

# రెండవరోజు కొనసాగిన ప్రజా పాలన గ్రామసభలు

**సూర్య మేడిపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండవరోజు గ్రామ సభలులో భాగంగా ఉమ్మడి మేడిపల్లి మండలంలోని కట్ల కుంట, గుండ్లపల్లి, కొండాపూర్, వల్లంపల్లి, దేశాయిపేట్,మాచాపూర్,గోవిందరం,మన్నెగూడెం గ్రామాలలో బుధవారం రోజు ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. కట్లకుంట గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో అడిషనల్ కలెక్టర్ లత పాల్గొ న్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. అర్హులైన పేదలు లిస్టులో పేరు లేని వారు కొత్త రేషన్ కార్డులకు,ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా కొరకు ఏర్పాటుచేసిన కౌంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్‌లు, పంచాయతీ కార్యదర్శులు,మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ షాహిద్ ఆలీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు-వేయి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - ఉండేడ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య ఎండపల్లి**



ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేయడానికి, ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజ యవంతం చేయడమే లక్ష్యంగా మండలంలోని ఉండేడ గ్రామంలో ఎమ్మా ర్పీఎస్ నూతన కమిటీని జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మోకెన పల్లి సతీష్,మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి, చొప్పదండి లక్ష్మణ్, ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ గౌరవాధ్యక్షు లు, చిలుక రాజయ్య, చొప్పదండి రాజయ్య, అధ్యక్షులుగా చిలుక అనిల్, ప్రధాన కార్యదర్శిగా, మంతెన అజయ్, ఉపాధ్యక్షులుగా చొప్పదండి చంద్ర శేఖర్, అధికార ప్రతినిధిగా చొప్పదండి శ్రీనివాస్ కోశాధికారిగా చిలుక అశోక్, ప్రచార కార్యదర్శి చొప్పదండి రాకేష్, చొప్పదండి చంద్రయ్య, కార్యవర్గ సభ్యులు, చిలుక రాకేష్, చిలుక మల్లేశం, చెనిగారపు నరసయ్య, చిలుక రాజేశం, చిలుక సతీష్, మంతె నరసయ్య, చిలుక శ్రీకాంత్, చొప్ప దండి మల్లేశం, చొప్పదండి శంకరయ్య, ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని సూచించారు. నూతన కమిటీ సభ్యులను గ్రామస్తులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు అభినందించారు.

# బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## - మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**సూర్య జగిత్యాల**



బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పిలుపునిచ్చారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ సీఎం అయ్యేవరకు అందరూ కలిసి పని చేయాలని అన్నారు. మీకు ఏ సమస్యలు ఉన్న నేను అండగా ఉంటా అని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం అధ్యక్షుడు ఆనంద్ రావు, మండల సీనియర్ నాయకులు కమలాకర్ రావు,గంగారెడ్డి యూత్ నాయకులు వేణు, శరత్, సృజన్, మురళీ, ప్రభు, ప్రశాంత్, మహిళలు సింధు ప్రియ, గౌతమి, లక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# 2 లక్షల 50 వేల ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం సంఘంపల్లి గ్రామానికి చెందిన ముక్కెర రాజ్ కుమార్ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక పరిస్తితి లేక ఇబ్బంది పడుతూ ఉండగా స్థానిక నాయకులు సమస్యను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే చొరవతో సీఎం సహాయనిది ద్వారా 2 లక్షల 50 వేల రూపాయలు విలువగల ఎల్ఓసిసీ జగిత్యాలలో బుధవారం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ రాజ్ కుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. వారివెంట మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు బాల ముకుందం, మాజీ సర్పంచులు మల్లయ్యా, అంజన్న, గొడిసెల గంగాధర్, రాజేశ్వర్ రెడ్డి,మాజీ పాక్స్ చైర్మన్ నారాయణ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

## - ఆ ర్డీ వో

**1సూర్య కోరుట్ల రూరల్**



మాదాపూర్, గుములాపూర్ గ్రామాలలో గ్రామ సభలు గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు త్వరలోనే రేషన్ కార్డులను అందజేస్తామని డిఆర్డిఓ రఘువరన్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రకటించిన పట్టికలో పేర్లు నమోదు కానివారు నిరాశ చెందవద్దని మళ్లీ పేర్లను నమోదు చేసుకోవచ్చని అందుకని మళ్ళీ గ్రామ సభ నిర్వహిస్తున్నామని ఆర్డీవో తెలిపారు. ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. లబ్ధిదారుల ప్రతిపాదనలు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు పొందిన లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించారు. అనంతరము దరఖాస్తులు రానివారివి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో రామకృష్ణ, స్పెషలాఫీసర్ జ్ఞానేశ్వర్, క్లస్టర్ ఆఫీసర్ సాయి, ఏఈ మిషన్ భగీరథ పంచాయితీ కార్యదర్శి, ఏవో, ఎఇఒ, ఎపీఒ తదితరులు పాల్గొన్నారు.

# మహిళాశక్తి సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన రెడీకో అధికారి

**సూర్య జగిత్యాల**



రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమం ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటు నిమిత్తం జగిత్యాల రూరల్ మండలంలో రెవెన్యూ వారు గుర్తించిన ప్రభుత్వ స్థలాలను పలు గ్రామాల్లో రెడీకో ఎడిఓ లక్ష్మి కాంతరావు పరిశీలించడం జరిగింది. తిమ్మాపూర్, పొలాస,నర్సింగపూర్,అంతర్గం, చల్ గల్, తాటిపల్లి గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను పరిశీలించి, సోలార్ ప్లాంట్ ఏర్పాటుకి సాధ్య సాధ్యలను పరిశీలించడం జరిగింది. సెర్ప్ ఎపిడి చరణ్ దాస్,కరెంట్ ఏడీ జావాహరల్ నాయక్, ఎపియం వి.గంగాధర్,రెవెన్యూ సర్వేయర్ నవీన్, సి.సి.లు గంగారాం, రవీందర్, సమాఖ్య అధ్యక్షురాలు సత్తవ్వ ఉన్నారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## - జాబితాల్లో పేర్లు లేని వారి నుండి మళ్లీ దరఖాస్తుల స్వీకరణ - ప్రజల ముంగిట్లో సంక్షేమ పథకాలు

## - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, జాబితాల్లో పేర్లు లేని వారి నుండి మళ్లీ దరఖాస్తులు స్వీకరించ బడుతుందని ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో జనవరి 26 నుండి అమలు చేసే రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు సంక్షేమ పథకాల అమలుపై ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కరెంటు బిల్లులు కట్టలేక ఇబ్బంది పడ్డ ప్రజలకు 200 యూనిట్ల విద్యుత్ మాఫీ చేసి సుమారు 80 శాతం మంది ప్రజలు కట్టే విద్యుత్ బిల్లు ప్రభుత్వం భరిస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు రాక ప్రజలందరికీ ఎంతో ఇబ్బంది పడ్డారని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి రేషన్ కార్డులు ఇచ్చారని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డులు లేని వారందరికీ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని వారికి సొంత ఇంటి స్థలం ఉంటే రూ 5 లక్షలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టించడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో ఉన్న 278 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఏక్కడ ఇల్లు లేని వారందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నియోజకవర్గానికి ప్రతి సంవత్సరానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరుగుతుందని, నాలుగు సంవత్సరాలుగా దశలవారీగా ఇండ్లు లేని వారందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఎంపిక చేయడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్నప్పుడు చేసిన వాగ్దానాలన్నీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చడం జరుగుతుందన్నారు. భూమిలేని నిరుపేదలందరూ ఉపాధి హామీలో సంవత్సరానికి 20 రోజుల పని దినాలు చేసి ఉంటే వారికి ప్రభుత్వం ఆరు నెలకు 6000 చొప్పున 12000 ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఈ నియోజకవర్గంలో రైతులు పండించిన వడ్లకు ఐదు కిలోల నుంచి 20 కిలోల వరకు క్వింటాలకు కట్ చేసి రైతులను నిలువున ముంచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ నియోజకవర్గంలో రెండు పంటల వరి ధాన్యముకు గింజ కటింగు లేకుండా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయించి రైతులను ఆదుకున్నామన్నారు. ఈ నియోజకవర్గంలో సన్న వడ్లకు 52 కోట్లు రైతులకు బోనస్ పడ్డాయని, మిగిలిన రైతుల మరో ఆరు కోట్ల 40 లక్షల బోనస్ త్వరలో పడుతుందన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉండి ఈ రాష్ట్రంలో ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసిందని, ఈ అప్పు భారాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజల మీద ఎలాంటి పన్ను వేయకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాడన్నారు. టేలాండ్ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు నాతోపాటు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కష్టపడుతున్నాడని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్‌ను సభాముఖంగా అభినందించారు. ఎస్సారెస్పీ కాలువకు మరమతుల చేసేందుకు 49 లక్షలు ప్రతిపాదనలు చేయడం జరిగిందని కాల్వ షటర్ కోసం 29 లక్షలు కూడా మంజూరికి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కానుకూలంగా స్పందించారని, ఈ మరమ్మతులు పూర్తయితే 200 క్యూసెక్కుల నీరు ఎస్సారెస్పీ కాల్వ ద్వారా హెూస్సేన్ మియా వాగులోకి కేవలం మూడు రోజుల్లోనే వచ్చి పెద్దరాతుపల్లి వరకు సాగునీరు అందుతుంది అన్నారు. మేము ప్రజా పాలకులను కాదు సేవకులమని ఎప్పుడు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ మాల, ఎంపీడీవో రామ్మోహనాచారి, తహసిల్దార్ ఎండి వకీల్, ఎంపీఓ కిరణ్,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, నాయకులు బాలె సమ్మయ్య, గాజనవేన సదయ్య, తులా మనోహర్ రావు, ఎండి మునీర్, ఆడేపు రాజు, సబ్బని రాజ మల్లు,అల్లం దేవేందర్, పులి ఇంద్ర కర్ణన్ రెడ్డి, బంగారి రమేష్, మాదాసు సతీష్, రానవేన శ్రీనివాస్,సోనాయిటెంకం శివ,రావి సదానందం, క్రాంతి,గ్రామ కార్యదర్శి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

## - మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి

**సూర్య మంథని**




గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణం రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సభలో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న గురుకులాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఉమ్మడి గురుకులాల 5వ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరని కోరారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ,జనరల్ గురుకులాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 తరగతిలో ఖాళీల కొరకు ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈలో 9వ తరగతి ప్రవేశానికి, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలో ఎనిమిదో తరగతి ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె వివరించారు. విద్యార్థులు ఫిబ్రవరి 01 లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థి కులం సర్టిఫికెట్ నెంబర్, ఆదాయం సర్టిఫికెట్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, బర్త్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, ఫోటో లతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదీన ఉంటుందని గుర్తు చేశారు. గురుకులాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం గురుకులాలపై ప్రత్యేకశ్రద్ధ వహించిందని ఆమె వివరించారు. విద్యార్థులకు మెనూ చార్జీలు పెంచడం వల్ల పౌష్టికమైన ఆహారం అందుతున్నట్లు ఆమె తెలిపారు. అర్హత గల విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆమె ఆశించారు. ఈ కార్యక్రమంలో మంథని డిప్యూటీ తాసిల్దార్ గిరి, ఏడిఏ అంజని మిశ్రా, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్ వికే రవి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని సాంఘిక సంక్షేమ గురుకుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి స్టేడియంలో పరేడ్‌పై శిక్షణ

## - పరిశీలించిన ఏఎస్ఓ అబ్దుల్ షబీరుద్దీన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో సెక్యూరిటీ సిబ్బంది పరేడ్‌పై శిక్షణ నిర్వహిస్తున్నారు. బుధవారం పరేడ్‌ను ఆర్జీ-3 ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబీరుద్దీన్ పరిశీలించారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎస్ & పీసీ, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పరేడ్‌లో పాల్గొంటారు. ఇన్స్ట్రక్టర్లు దగ్గుల శ్రీనివాస్ వీరికి శిక్షణ ఇస్తున్నారు.

# వర్క్ సైట్ స్కూల్ సందర్శన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రభుత్వం విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి 25 వరకు 0 నుండి 14 సంవత్సరాల బడిబయటి పిల్లల సర్వేలో భాగంగా మండలం లోని రాఘవాపూర్ ఇటుక బట్టిలలో ఏర్పాటు చేసిన స్కూల్ ను జిల్లా విద్యాధికారి మాధవి సందర్శించారు. రాఘవపూర్ కాంప్లెక్స్, పరిసర ప్రాంతాల్లో ఉన్న రాఘవపూర్, రంగాపూర్ గౌరెడ్డి పేట లలో ఇటుక బట్టిలో పనిచేసే కార్మికుల పిల్లలను 90 మందినికె రాఘవపూర్ కాంప్లెక్స్ సి ఆర్ పి శ్రీలత గుర్తించారు. వీరికి వర్క్ సైట్ స్కూల్లో కావాల్సిన ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాధికారి మాధవి ఆదేశించారు. వర్క్ సైట్ స్కూల్లో ఇటుక బట్టి యజమానులకు తగు సూచనలు చేశారు.

# లింగ నిర్ధారణ చట్టం అడ్వైజర్ కమిటీ సమావేశం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



గర్భస్తపూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధం చట్టం అడ్వైజర్ కమిటీ సమావేశం బుధవారం జిల్లా వైద్య శాఖ అధికారి అన్న ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని స్కానింగ్ కేంద్రాలలో ఆడ మగ అని నిర్ధారించకూడదని అన్నారు. లింగ నిర్ధారణకు ప్రోత్సహించిన చట్టపరంగా శిక్షార్హులు అని తెలిపారు. మూడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలపై ఎప్పటికప్పుడు నిఘా పెడుతున్నామని తెలిపారు. ఆడపిల్లకు జన్మనిద్దాం.. వారిని చదివిద్దాం.. అనే నినాదంతో ముందుకు వెళ్దామని తెలియజేశారు. అనంతరం లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలుపరచుటకు చేయవలసిన కార్యక్రమాల గురించి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గైనకాలజిస్ట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వైద్య విధాన పరిషత్ లో గల మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ పోస్టును కాంటాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఆసక్తి గల వైద్యులు వారి యొక్క దరఖాస్తులను బయోడేటా తో పాటు జిల్లా ఆసుపత్రి నందు అందించాలని, మిగతా వివరాలకు 8499061999 నెంబర్ నందు సంప్రదించాలని డిసిహెచ్ఓ పేర్కొన్నారు.

# వలస కూలీల పిల్లలకు చదువుకునేందుకు సామాగ్రి అందించిన కోలుముల పౌండేషన్

**సూర్య ధర్మారం**



పత్తిపాక పాఠశాలలో చేరిన వలస కూలీల పిల్లలకు విద్యార్థులకు కావాల్సిన సామాగ్రిని కొలుముల దామోదర్ యాదవ్ NRI కేనడా బుధవారం నాడు అందించారు. ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామంలో ఇటుక బట్టీలలో పనిచేయటానికి ఒరిస్సా నుండి వచ్చిన వలస కుటుంబాలకు చెందిన పిల్లలను స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లయ్య, సీఆర్పీ ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు సునిల్‌తో కలిసి ఈ రోజు పాఠశాలలో చేర్పించు కోవటం జరిగింది. ఇట్టి విద్యార్థులకు అవసరమగు నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులు తదితర సామాగ్రిని కొలుముల దామోదర్ యాదవ్ పౌండేషన్ తరపున పౌండేషన్ ఇంచార్జి వేల్పుల నాగరాజు విద్యార్థులకు బుధవారంనాడు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పౌండేషన్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు శ్రీలత, శారద, సునిల్ పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా... చోరికి గురైనా...

## - సీఈఐఆర్ పోర్టల్ లో కంప్లైంట్ నమోదు చేయండి - 200 మొబైల్ ఫోన్ లు బాధితులకు అందజేత - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని**

మొబైల్ ఫోన్ చోరీకి గురైనా.. లేకపోతే ఎక్కడైనా పోగొట్టుకున్నా వెంటనే సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ (సీఈఐఆర్)లో కంప్లైంట్ నమోదు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ చెప్పారు. ఈ మేరకు బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ కమలాకర్ నేతృత్వంలో కమీషనరేట్ సీసీఎస్, ఐటీ సెల్ బృందాలు స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ రికవరీ మేళా జరిగింది. ఈ సందర్భంగా పోగొట్టుకున్న, చోరికి గురైన సెల్ ఫోన్‌ల ఆచూకీ తెలుసుకొని పోలీసులు స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పోగొట్టుకున్న వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు గుర్తించేందుకు అందుబాటులోకి తీసుకొచ్చిన సీఈఐఆర్ పోర్టల్ మంచి ఫలితాలనిస్తోందని వివరించారు. చోరికి గురైన లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ ల ఆచూకీ కోసం సీసీఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 5280 మంది బాధితులు సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా, ఇప్పటి వరకు 1538 సెల్




ఫోన్ లను స్వాధీనం చేసుకొని పోగొట్టుకున్న వారికి అందించినట్లు చెప్పారు. కొంతకాలంగా సీసీఎస్, ఐటి సెల్ పోలీసులు శ్రమించి మరో సుమారు 200 ల సెల్ ఫోన్ లను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కలిగించేందుకు డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సీఈఐఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని సీపీ తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో 19 ఏప్రిల్ 2023 నుండి ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు ఎంతోమంది బాధితులకు న్యాయం చేయడం జరిగిందని, ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో మొబైల్ ఫోన్ ను బ్లాక్ చేసి, సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని చెప్పారు. ప్రస్తుత మానవ జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలకంగా మారిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా, నగదు చెల్లింపులు చేయాలన్నా, ఏదైనా దరఖాస్తు చేసుకోవాలన్నా మొబైల్ ఫోన్ పైనే ఆదారపడుతున్నామని అన్నారు. ఫోన్ పోయిన లేదా దొంగిలించబడిన ఫోన్‌లను వెతికి పెట్టడానికి కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫోన్‌లు పోగొట్టుకున్న వారు తిరిగి తమ ఫోన్‌లు పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. మొబైల్ ఫోన్ రికవరీలో పాల్గొన్న సిసిఎస్ ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసిఎస్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎస్ఐలు ఏ.మధుసూదన్ రావు, కె.నరేష్, బి.జీవన్, ఎం.చంద్రశేఖర్, ఎం.శివకేశవులు, ఎన్.శ్రీధర్, బి.భూమన్న, ఎన్.శామ్యూల్ పాల్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, దేవేందర్, ప్రేమ్ సింగ్, సత్తయ్య, హేమ సుందర్, దేవేందర్, కానిస్టేబుల్లు రాజమౌళి, విష్ణు, జి.సతీష్, జయచంద్ర, బి.శ్రీనివాస్, భరత్, ఐటీ సెల్ కోఆర్డినేటర్ హెడ్ కానిస్టేబుల్ రాము, బి.రమేష్, వి.రాజేందర్‌ను పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికే ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య జూలపల్లి**

పేదల అభ్యున్నతికే ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు కొరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలు బుధవారం వడ్కాపూర్, కీచులాటపల్లె, బాలరాజుపల్లె, కుమ్మరికుంట, వెంకట్రావుపల్లిల గ్రామంలో నిర్వహించగా వడ్కాపూర్ గ్రామసభలో పాల్గొని ప్రజా ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ




ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు, రైతుభరోసా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అందిస్తామని,వ్యవసాయ భూమిలేని కుటుంబాలను గుర్తించామని వీరికి సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడుతలలో వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అర్హుల జాబితా గ్రామాలలో ప్రదర్శిస్తామని, ఏదైనా అభ్యంతరాలు ఉన్నా, ఇంకా ఎవరైన అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. కాగా ఆయా గ్రామాల్లో దరఖాస్తు చేసుకున్న కానీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులకు రాలేదని అధికారులను ఆయా గ్రామాల్లో నిలదీశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దా.శంకర్,మండల తహసిల్దార్ జక్కని స్వర్ణ, ఎంపీడీవో పద్మజ, ఏడిఏ శ్రీనాథ్, ఏవో ప్రత్యూష,ఏపీఓ సదానందం, ఆర్ ఐ లు సందీప్ రెడ్డి, సదయ్య,ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు,పుల్లూరి వేణుగోపాల్ రావు,కొమ్మ పోచాలు, బండి స్వామి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్ పి.హెచ్.సిని డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను తనిఖీ చేసి సాధారణ ప్రసవాలు జరిగేలా సిబ్బంది కృషి చేయాలని అన్నారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని, రోగుల సంఖ్య పెంచాలని, అందరికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. అసంక్రమిక వ్యాధులైన బిపి, డయాబెటిస్ వ్యాధులకు సకాలంలో పరీక్షలు చేసి వైద్య చికిత్సలు అందించాలని కోరారు. ఓరల్ క్యాన్సర్స్ గుర్తించి సకాలంలో చికిత్స జరిగేలా చూడాలని, అన్ని వైద్య ఆరోగ్య కార్యక్రమాలు అన్నిటిని అమలు చేసి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండేలా చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ మధు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామ్, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు హుజురాబాద్‌లో దివ్యాంగులకు జాబ్ మేళా

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 23వ తేదీ గురువారం దివ్యాంగులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ సిడిపిఓ సుగుణ తెలిపారు. హుజురాబాద్ ప్రాంతంలోని 35 సంవత్సరాల లోపు దివ్యాంగులు తమ అర్హత పత్రాలతో జాబ్ మేళాకు హాజరు కావాలని తెలిపారు. జాబ్ మేళా ఉదయం 10 గంటల నుండి నాలుగు గంటల వరకు జరుగుతుందని, వివిధ ప్రైవేట్ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు హాజరవుతాయని, ఈ అవకాశాన్ని దివ్యాంగులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## పూర్తి స్థాయి నష్ట పరిహారం అందించాలని మంత్రులకు వినతి

**సూర్య గంగాధర**

కాళేశ్వరం నీటి తరలింపులో భాగంగా అదనపు టి ఎం సి నీటికోసం రైతులు కోల్పోయిన వ్యవసాయ భూములకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గంగాధర, రామడుగు మండలాల రైతులు పర్యటనకు వచ్చిన మంత్రులకు వినతి పత్రం సమర్పించారు. పూర్తిస్థాయి పరిహారం అందించకుండా కాలువ పనులు పూర్తి చేస్తున్నారు అన్నారు. 80% నష్ట పరిహారం అందించి మిగతా నష్టపరిహారం అందించకుండా పనులు చేపట్టలేదు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత మూడు సంవత్సరముల క్రితం చాలా పనులు ప్రారంభించి నేటి కూడా నష్టపరిహారం అందించకుండా ఉండడంతో రైతులు అందంగా నష్టపోతున్నామన్నారు వెంటనే పూర్తిస్థాయి నష్టపరిహారం అందించి గంగాధర రామడుగు రైతులను ఆదుకోవాలని కోరారు.

## విద్యుత్ కార్మికులకు అధునాతనమైన భద్రత పరికారాలు అందజేత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విద్యుత్ సంస్థలో విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ సిబ్బంది భద్రత దృష్ట్యా, సీఎండీ. వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ మేక రమేష్ బాబు, సేఫ్టీ ఆఫీసర్ ఉపేందర్ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి విద్యుత్ కార్మికులకు అధునాతనమైన భద్రత పరికారాలైన ఎర్థ్ రాడ్స్, సబ్ స్టేషన్ టూల్ కిట్స్, ట్రీ కట్టింగ్ మెషీన్స్, టెలీస్కోపిక్ లాడర్స్, సేఫ్టీ బెల్ట్స్, సేఫ్టీ జాకెట్స్, దాని యొక్క పని విధానాన్ని నిపుణుల సమక్షంలో విద్యుత్ కార్మికులకు అవగాహన కల్పించడం జరిగింది. క్షేత్రస్థాయిలో విద్యుత్ మరమత్తులు, లైన్ మెయింటెనెన్సులో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, అదే విధంగా విద్యుత్ అంతరాయం ఉన్న ప్రదేశాలను సకాలంలో చేరుకోవడానికి ఎమర్జెన్సీ వెహికల్‌ని సబ్ డివిజన్‌కి అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ రాజం గారు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పంజాల శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ టౌన్ -1 సబ్ డివిజన్, టౌన్-1, 3, 5, 8 అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్లు, క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం పట్ల విద్యుత్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## ఏడిఇ టౌన్-1, ఏఈ టౌన్-5, ఏఈ టౌన్-8లకు సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సిఎండి. వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌పై ఉండే ఎచ్ జి ఫ్యూజ్ సెట్‌కి ఉండే పింగాణీ జాయింట్ వద్ద ఉండే ఇనుప పరికరంకి డెన్ ప్లాస్ట్‌తో, హై డెన్సిటీ పాలి ఇతిలిన్ పైపులను కట్ చేసి ఇన్సులేషన్‌లాగా అమర్చి చిన్న చిట్కా తో విద్యుత్ అంతరాయలను అరికట్టేందుకు సిబ్బంది కృషి చేసి టౌన్-5, టౌన్-8 సెక్షన్స్‌లో 100% అన్ని ఫీడర్లు లు కంప్లీట్ చేశారని పర్యవేక్షక ఇంజనీర్. మేక రమేష్ బాబు, డివిజనల్ ఇంజనీర్ జంపాల రాజం, టౌన్-1 ఏడిఇ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఏఈ టౌన్-5 నజియ జబీన్, ఏఈ టౌన్ -8 ఫసి అహ్మద్‌ని సన్మానం చేశారు.పింగాణీ జాయింట్‌ల వద్ద పక్షి, ఉడుత, తోండ, బల్లి లాంటి చిరుప్రాణి చేరితే తక్షణమే విద్యుత్ గాతానికి గురి అయి అవి మృతి చెందడంతో పాటు విద్యుత్ సరఫరాకీ అంతరాయం ఏర్పడుతుంది. Town-1 సబ్ డివిజనల్ పరిధిలో 910 ట్రాన్స్ఫార్మలు ఉండగా 454 ట్రాన్స్ఫార్మర్‌లకు డెన్ ప్లాస్ట్, HDPE పైప్స్‌తో అమర్చడం జరిగింది.10ఫీడర్‌లకు 100%అమర్చినారు.

## బ్రిడ్జీ నిర్మాణం కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం

**సూర్య గన్నేరువరం**



మూడు మండలాల ప్రజల ప్రయోజనం కోసం మానేర్ డ్యాంపై కరీంనగర్ లోని లారెల్ స్కూల్ వెనుక నుండి మైసమ్మ గుట్ట వరకు బ్రిడ్జీ నిర్మాణం కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో తీర్మానం చేసిన వినతిపత్రం కాపీని బుధవారం ఎల్ ఎమ్ డీ కాలనీలోని ఎమ్మె ల్యే క్యాంపు ఆఫీసులో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి ఇవ్వడం జరిగింది.చొక్కారావుపల్లె నుండి బ్రిడ్జి నిర్మాణం చేస్తే ఒక్క ఊరికి మాత్రమే ప్రయోజనమని అలా కాకుండా కరీంనగర్‌లోని లారెల్ స్కూల్ వెనుక నుండి స్మశాన వాటికి పక్కనుండి మధ్యలో కిలోమీటర్ పావు బ్రిడ్జి మైసమ్మ గుట్ట వరకు గన్నేరువరం మండల కేంద్రంకు వెళ్లే విధంగా మా ర్చాలని కోరడం జరిగింది.మూడు మండలాల్లోని సుమారు 120 గ్రామా లకు ఉపయోకరంగా ఉంటుందని ఎమ్మెల్యేకు వివరించడం జరిగింది. దీని కి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జేఏ సీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్,పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు పురంశెట్టి బాలయ్య,గువ్వ వీరయ్య, చింతలపెల్లి నర్సింహారెడ్డి,జక్కనపల్లి సత్తయ్య, మల్లేశం, కుల సంఘాల నాయకులు, జేఏసి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఆంగ్ల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 21న పెద్ద పల్లి జిల్లా స్థాయిలో నిర్వహించిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలలో కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల మోడల్ స్కూల్ విద్యార్థినిలు అత్యంత ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. పి.అక్షయ, వి.సాయి శివాని మల్యాల మోడల్ స్కూల్‌లోని 9వ తరగతి విద్యార్థులు ఎంపిక కాబడ్డారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మెడల్స్ మరియు ప్రశంసా పత్రంతో విద్యార్థులను అభినందించారు.

### ఏడాది కింద స్వీకరించిన

# ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయి..? మూలకు పడేసినట్టేనా..?

**- కుల గణ సర్వేతో సేకరించిన డేటా ఏమైంది?**

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా పాలన పేరిట స్వీకరించిన దరఖాస్తులు ఏమయ్యాయని..? ఇటీవల కుల గణన సర్వే పేరిట స్వీకరించిన డేటా ఏమైందని..? ఏడాదికాలంగా ఎన్ని ప్రజాపాలన అప్లికేషన్లు పరిష్కరించారో చెప్పకుండా మళ్లీ ప్రజా పాలన దరఖాస్తుల పేరిట గ్రామ సభలు నిర్వహించి ఏం చేస్తారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ప్రశ్నించారు. బుధవారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంగా వివిధ పథకాలకు దరఖాస్తులు స్వీకరించడం, అర్హులను, లబ్ధిదారులను సంబంధిత కార్యాలయాల చుట్టూ తిప్పిస్తూ జనాలతో ఆటలాడుకుంటుందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో ప్రజాపాలన పేరిట దరఖాస్తులను స్వీకరించి వాటిలో ఏ ఒక్కరి అప్లికేషన్ అయిన పరిష్కరించకుండా అటకెక్కించిందన్నారు.



మళ్లీ కుల గణన సర్వే పేరిట కుటుంబ పూర్తి డేటాను సేకరించి, ఇందులో కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన వారికి రేషన్ కార్డులను ఇచ్చిందని ఆయన ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ రైతు రుణమాఫీ కొందరికే చేసి, రుణమాఫీ కాని రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో తిరిగేలా చేసిందని, సంబంధిత వివరాలతో అప్లికేషన్ లు తీసుకొని నేటికీ అనేకమంది రైతులకు రుణమాఫీ చేయకుండాగోసపెడుతుందన్నారు. దరఖాస్తులు, ప్రజల డేటాను స్వీకరించి కాంగ్రెస్ ఏడాది కాలంలో సాధించిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే బాహాటంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, శ్రేయోభిలాషులకే పథకాలు ఇస్తామని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నప్పుడు దరఖాస్తుల స్వీకరణ ఎందుకని ఆయన ప్రశ్నించారు. అసలైన అర్హులకు, లబ్ధిదారులకు న్యాయం చేయకుండా వాళ్లను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం ప్రజా పాలన పేరిట ఏర్పాటుచేసిన గ్రామసభల్లో గతంలో ఎంతమంది వివిధ పథకాల కోసం ప్రజాపాలన దరఖాస్తులు పెట్టుకున్నారో వారి పేర్లను కూడా గ్రామ వార్డు సభల్లో అధికారులు చదవాలన్నారు. మళ్లీ ప్రజాపాలన కొత్త దరఖాస్తులు ఎందుకో కూడా చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు వీటికి సమాధానం చెప్పకుండా కేవలం దరఖాస్తులు స్వీకరించే ప్రయత్నం చేస్తుందని, ఇది కేవలం రాబోయే లోకల్ ఎలక్షన్‌ను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న నయా డ్రామా మాత్రమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంగా ప్రజల సమస్యలను పరిష్కరించకుండా దరఖాస్తుల స్వీకరంతో టైంపాస్ పాలన కొనసాగిస్తుం దని ఆయన ఈ సందర్భంగా తీవ్రంగా విమర్శించారు.

# చేతివ్రాతతో చిన్నారుల భవితవ్యాన్ని మారుస్తున్న చేతివ్రాత నిపుణుడు అభినవ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చేతివ్రాత తలరాతని మారుస్తుందనే నానుడి మనందరికీ తెలిసిందే. కానీ మారుతున్న కాలంతో పాటు మానవుడు ఎంతో వేగంగా ముందుకు ప్రయాణిస్తున్నాకూడా ఇంకా కొన్ని విషయాలలో ఎంతోవెనక బడి పోతున్నాడు. నేటి కృత్రిమ మేధ ప్రపంచంలో కంప్యూటర్, సెల్ ఫోన్ లేకుండా బ్రతకడం కష్టమైన తరుణంలో కూడా మనిషి తన దైనందిన జీవితంలో చేతివ్రాత ఉపయోగించకుండా ఉండలేదు. నేటి సమాజంలో చాలా మంది విద్యార్థులు సాంకేతిక అభివృద్ధి సాకుతో





మొబైల్ వాడకం ఎక్కువ అవడం మూలాన చేతివ్రాతని నిర్లక్ష్యం చేస్తున్నారు. సరియైన అవగాహన, సాధన లేకపోవడం వల్ల విద్యార్థులు చాలామంది వారు రాసే వ్రాత వారికే అర్థం కాక పరీక్షలలో చాలా మార్కులను కోల్పోతున్నారు. ఇలాంటి తరుణంలో చేతివ్రాతకి ప్రాముఖ్యతని ఇస్తూ, చేతివ్రాతపై ఉన్న మక్కువతో విద్యార్థులకు మంచి చేతివ్రాత ని నేర్పించడమే తన వృత్తిగా చేసుకొని గత పదిహేను సంవత్సరాలుగా 70 వేలకు పైగా విద్యార్థులకు చేతివ్రాతని నేర్పిస్తూ ఎంతోమంది విద్యార్థులు వారి పరీక్షలలో మంచి మార్కులు సాధించడానికి మార్గం సుగమం చేశాడు చేతివ్రాత నిపుణుడు దిడ్డి అభినవ్. అభినవ్ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌లలోని 50కి పైగా విద్యాసంస్థల్లో సుమారు 70 వేలకి పైగా విద్యార్థులకు తెలుగు,హిందీ,ఆంగ్లం భాషలలో చక్కని చేతివ్రాతపై శిక్షణని ఇస్తున్నాడు.ప్రస్తుతం అభినవ్ పారమిత విద్యాసంస్థలలో చేతివ్రాత నిపుణుడి గా పనిచేస్తున్నారు. అభినవ్ సొంతూరు జమ్మికుంట కాగా చిన్నతనం నుండే చేతివ్రాత పై ఉన్న ఆసక్తితో తల్లిదండ్రులు,సోదరుని ప్రోత్సాహంతో మెలుకువలు నేర్చుకుని విద్యార్థులకు చక్కని చేతివ్రాతని నేర్పిస్తున్నాడు.చక్కని చేతివ్రాత తలరాతని మారుస్తుంది అనేది నానుడి కానీ తలరాతని కూడా తలదన్నేదే చేతివ్రాత అని, చేతివ్రాతని నేర్చుకోవడం చాలా సులభం అని, దానికి సరియైన శిక్షణ, సాధన అవసరమని తెలిపారు. ఎందరో విద్యార్థులకు చక్కని చేతివ్రాతని నేర్పిస్తూ, వారు పరీక్షలలో అధిక మార్కులు సాధించేలా చేస్తున్న అభినవ్‌ని పారమిత విద్యార్థుల అధినేత డా.ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు.

### యూనిఫైడ్ కౌన్సిల్ జాతీయ స్థాయి

# జి.కె. ఒలంపియాడ్లో అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులకు అత్యుత్తమ పతకాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే సామాజిక అవగహాన పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని, తద్వారా వారు అందులో నిపుణులు అవుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని అంశాలను సమగ్రంగా విద్యార్థులకు విశ్లేష్ణాత్మకంగా తెలుపాలని తద్వారా వివిద అంశాల పట్ల



అవగాహన పెరుగుతుందని మరియు పోటీ పరీక్షలలో పాల్గొనడానికై విశ్వాసం కల్గుతుందని చెప్పారు.విద్యార్థులకు తరగతిగదుల్లో ప్రతి అంశం గురించి చాలా అవగాహన కల్పిస్తామని, విషయాలను తెలియపర్చడం జరుగుతుందని చెప్పారు. పాఠశాలలో ఇచ్చిన ప్రోత్సాహంతో వివిద పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో యూనిఫైడ్ కౌన్సిల్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి జి.కె. ఒలంపియాడ్లో పాఠశాలకు చెందిన బి. విహార్ 4వ తరగతి, వి.విహాన్ శౌరి 4వ తరగతి, ఎ. అక్షయగ్న 6వ తరగతి, డి. సమ్మితా రెడ్డి, 6వ తరగతి, యం. శివేన్ రెడ్డి, 7వ తరగతి, వి. జయంత్ క్షేత్రజ్ఞ 8వ తరగతి,ఇ.ఆరుష్ పటేల్ 9వ తరగతి పతకాలు సాధించి పై చేయి సాధించారని హర్షం వ్యక్తం చేస్తు ప్రాంగణంలో ఏర్పాటుచేసినటువంటి సభలో శుభాభినందనలు తెలియజేశారు.ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి నెల సాధారణ ప్రసవాలను పెంచాలి

**- జిల్లా వైద్యాధికారి వెంకట రమణ**

**సూర్య, వీణవంక**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా వైద్యాధికారి వెంకట రమణ సూచించారు. బుధవారం వీణవంక మండల కేంద్రములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉప వైద్యాధికారి చందుతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రోగుల రిజిస్టర్‌ను



పరిశీలించారు. అనంతరం వైద్యురాలు వరుణను సాధారణ ప్రసవాలతో పాటు నిరంతరం జరిగే వైద్య కార్యకలాపాలపై అడిగి తెలుసుకోడంతో పాటు సిబ్బంది హాజరవుతున్న తీరును అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు.

# జిటిఏ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖచే ముద్రించిన 2025 సంవత్సర డైరీ, క్యాలెండర్‌లను బుధవారం రోజున కరీంనగర్లోని పార్లమెంటు కార్యాలయంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు.ఇట్టి కార్యక్రమంలో జిటిఏ కరీంనగర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్ సుధాకర్, మోతె చంద్రశేఖర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు గాజుల రవీందర్, కోశాధికారి శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు ఎం శ్రీనివాస్ గారు,అభిషేక్,కోశాధికారి శ్రీనివాస్, మహిళా కార్యదర్శి సిహెచ్ ప్రమీల, రాజేందర్, రమేష్ రెడ్డి, ప్రసాదరావు, తిరుపతి, ఆనందం,అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలలు, కళాశాలలో

# ప్రచారం నిర్వహించిన డా. ప్రసన్న హరిక్రిష్ణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలో కరీంనగర్-నిజామాబాద్-అదిలాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, అసిస్టెంట్ ప్రొఫెసర్ (రిజైన్డ్) డా.ప్రసన్న హరిక్రిష్ణ కరీంనగర్ టౌన్‌లో పలు పాఠశాలలు, కళాశాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడంలో కృషి చేశానని తెలియజేయడం జరిగింది.ఉద్యోగుల, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన 19 ఏళ్ల సర్వీస్‌ను వదులుకొని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా మీ ముందుకు వస్తున్నానని,ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య ఒక కనెక్టింగ్ లింక్‌గా వుంటానని తెలియజేయడం జరిగింది. శాసన మండలిలో నిరుద్యోగుల గొంతుక నవుతానని మార్చ్‌లో జరగబోయే శాసన మండలి ఎన్నికల్లో మీ వాడిగా, మీ కుటుంబ సభ్యుడిగా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి నన్ను ఆశీర్వదించవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో పాఠశాలల, కళాశాలల యాజమాన్యం,స్టాఫ్, ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# శస్త్ర చికిత్సకు ఎల్‌ఓసి అందజేత

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి 14వ వార్డుకు చెందిన ప్రాణాపాయ స్థితిలో ఉన్న సమ్మెట సాయిరాంకు శస్త్ర చికిత్సకు బుధవారం ఎల్‌ఓసి అందజేశారు. నిరుపేద అయిన సాయిరాం గుండె శస్త్ర చికిత్స అవసరం కావడంతో అతనికి శస్త్ర చికిత్సకు డబ్బులు లేవన్న విషయం గ్రామవాసి అర్జున్ ద్వారా తెలుసుకున్న సామాజికవేత్త, సాఫ్ట్ వేర్ కంపెనీ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్ స్పందించి ప్రభుత్వం నుండి వైద్య ఖర్చుల కోసం 1.25 లక్షల రూపాయల ఎల్‌ఓసి మంజూరు చేయించి బాధితులకి అందజేశారు. ఎల్‌ఓసితో పాటు శస్త్ర చికిత్సకు అవసరమైన రక్తాన్ని కూడా ఆయన సిద్ధం చేశారు. అభాగ్యుడికి చేయూతనిచ్చిన సామాజికవేత్త సబ్బని వెంకట్ కృషికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.



# జిల్లా న్యాయమూర్తినీ కలిసిన టీఎన్జీవో నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్‌లోని జిల్లా కోర్టులోని జిల్లా న్యాయమూర్తి ఛాంబర్‌లో ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి బి. ప్రతిమ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జిల్లా కలెక్టర్, టీఎన్జీవోల కేంద్ర సంఘం సంఘం అధ్యక్ష కార్యదర్శులచే ఆవిష్కరించబడిన టీఎన్జీవోల సంఘం 2025 డైరీని అందజేయడం జరిగింది. అదే విధంగా జ్యూడిషియల్ సిబ్బంది కూడా డైరీని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మిందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మీకాంత్, రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికే సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

## - బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరిట నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నది ఎందుకోసమో.. అర్థం కాని పరిస్థితి నెలకొందని బీ. ఆర్. ఎస్ నాయకులు ఆరోపించారు. కమాన్ పూర్ మండల కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా పాలన గ్రామ సభలు లబ్ధిదారుల ఎంపిక కోసమే నిర్వహిస్తున్నాం అని చెబుతున్నప్పటికీ ఈ గ్రామ సభల్లో అర్హులైన వారి పేర్లు అంటూ తెలియజేస్తూ చదువుతున్నారే తప్ప.. వీళ్ళే అర్హులు అంటూ ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అర్హులైన వారు ఎందరో ఉన్నప్పటికి అందులో చాలా మంది పేర్లు అర్హులైన వారి జాబితాలో లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇంతకీ ఈ సంక్షేమ పథకాలకు సంబంధించిన అర్హులైన వారి జాబితా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి, వారి సానుభూతి



పరులకు అనుకూలంగా తయారు చేసినట్లు ఉందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన వారంటు జాబితాలో పేర్లు చదువుతున్నారే తప్పా.. పలానా గ్రామంలో ఎంత మందికి ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించకుండా గోప్యంగా ఉంచడంలో అంతర్యామేమిటి అని ప్రశ్నించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే ఒక్క కమాన్ పూర్ మండలంలోనే 3,145 మంది ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులు చేసుకున్నారని వెల్లడించారు. అసలు విషయం ఏమిటంటే నియోజకవర్గంలో 200కు పైగా గ్రామ పంచాయతీలు ఉంటే గ్రామ పంచాయతీకి కనీసం 20 ఇందిరమ్మ ఇండ్లు కూడ మంజూరయ్యే అవకాశాలు లేవని స్పష్టం చేశారు. ఈ వాస్తవిక పరిస్థితిని దాచి ప్రజా పాలన గ్రామ సభల్లో అర్హుల జాబితా చదువుతూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయానే ఆశ కల్పిస్తూ గారడి విద్యను ప్రదర్శిస్తూ.. ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా.. నిజమైన అర్హులైన వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్, మాజీ జెడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ విభాగం అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, పెండ్లి నారాయణ, మచ్చ గట్టయ్య, రాచకొండ రవి,పోలుదాసరి సాయి కుమార్, మాచిడి శంకర్, ఎలాబోయిన రామ్మూర్తి, తోట రాజ్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన.. ఆగ్రహం మధ్య...ప్రజా పాలన గ్రామ సభలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలో ప్రజా పాలన గ్రామ సభ బుధవారం గుండారం, గొల్లపల్లి, రొంపికుంట గ్రామాల్లో అధికారులు నిర్వహించారు. ఈ గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో ముందుగా అధికారులు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన వారి పేర్ల జాబితాను చదివి వినిపించారు. ఇందులో భాగంగా గుండారం లో ముదాం భాగ్య అనే మహిళ తాను ఉపాధి హామీ పథకంలో గత ఏడాది 20 రోజులకు పైగా పని చేశారు. మాకు గుంట వ్యవసాయ భూమి కూడా లేదు. కానీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అర్హులైన వారి పేర్ల జాబితాలో తన పేరు లేకపోవడంపై విస్మయం చెంది అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా తనకు అర్హులైన వారి పేర్ల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే గొల్లపల్లి గ్రామంలో మాత్రం ప్రజా పాలన గ్రామ సభలో ప్రజలు ఇది లబ్ధిదారుల జాబితా కాదని, దరఖాస్తు చేసుకున్న



వారి పేర్లను మాత్రమే చదివి వినిపించారని ఇందులో ఆ పథకాలు ఎవ్వరికి ఇస్తారో.. లేదో అని చర్చించుకున్నారు. అలాగే రొంపికుంట ప్రజా పాలన గ్రామ సభ లో వివిధ సంక్షేమ పథకాల అర్హులైన వారి పేర్ల జాబితా చదివిన సమయంలో అభ్యంతరాలను ప్రజలు వ్యక్తం చేశారు. దీంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. ప్రధానంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులైన వారి పేర్ల జాబితా చదువుతున్నప్పుడు.. దళిత సామాజిక వర్గానికి సంబంధించిన వారి ఒక్కరి పేరు కూడా లేకపోవడంతో అధికారుల పై ఆ సామాజిక వర్గం నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ఆందోళన చేస్తూ.. ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళన పెద్దగా మారకుండా సముదాయించారు. ఇది ఇలా ఉండగా దళిత సామాజిక వర్గానికి చెందిన గుడి వందల బాలయ్య అనే వ్యక్తి తనకు ఇంటి నివాస స్థలం ఉందని, గుంట వ్యవసాయం భూమి లేదని, పేదరికంలో మగ్గుతున్నానని అయినా నాకు ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన జాబితాలో తన పేరు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా అద్దె ఇండ్లలో ఉంటూ ఇళ్ళు కట్టుకోవడానికి స్థలం ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన వారి జాబితాల్లో పేర్లు లేకపోవడం పై విస్మయం చెంది అధికారుల సర్వే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రొంపికుంట లో జరిగిన ప్రజా పాలన గ్రామ సభ ఆందోళన.. ఆగ్రహం.. ఆరోపణలు, ప్రశ్నల మధ్య ఉద్రిక్త వాతావరణంలో జరిగింది. ఈ గ్రామ సభల్లో మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో లలిత, తహసీల్దార్ వాసంతి లతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు

**- 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు మూడో తడి సాగునీటి విడుదల**

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం ఎస్సారెస్పీ డీ 83, డీ 86 కాలువల సాగునీటి విడుదలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పెద్దపల్లి జిల్లాలో డీ-83, డీ-86 కాలువల వివరాలను అధికారులు మ్యాప్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో యాసంగి పంటకు ఎస్సారెస్పీ ప్రాజెక్టు పరిధిలో డీ-83, డీ- 86 కాలువల ద్వారా సాగు నీరు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. యాసంగి



పంటకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు తయారు చేసుకున్నామని వారం విడిచి వారం ఆన్ ఆఫ్ పద్ధతిలో ఇప్పటి వరకు రెండు తడుల నీటిని అధికారులు విడుదల చేయడం జరిగిందని, జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు మూడో తడి సాగునీటి విడుదల ఉన్నందున, చివరి ఆయకట్టు వరకు సాగునీరు వెళ్లే విధంగా నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సాగు నీటి విడుదల అంశంలో ఎక్కడ ఎటువంటి లోపం రాకుండా అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ సాగునీరు సమృద్ధిగా రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్, ఈఈ ఇరిగేషన్ సుల్తానాబాద్ ప్రసాద్, ఈఈ మంథని బల్ రామయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులను పరిశీలించిన మంథని డీ.ఎల్.పి.ఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సుందిళ్ల గ్రామ పంచాయతీ లో ప్రజా పాలన గ్రామ సభ రికార్డులను బుధవారం మంథని డీ.ఎల్.పీ.ఓ కొమ్మెర సతీష్ కుమార్ పరిశీలించారు. ఆకస్మికంగా సుందిళ్ల గ్రామ పంచాయతీని సందర్శించారు. మంగళవారం జరిగిన గ్రామ సభ వివరాలు, మినిట్స్ రిజిస్టర్‌లో పథకముల వారీగా నమోదు చేసిన రికార్డులను పరిశీలించారు. తగు సూచనలు జారీ చేశారు. మరియు జాబితాను పరిశీలించి అనర్హులు ఉన్నట్లు అయితే



తొలగించి, అర్హులు ఉన్నట్లయితే మళ్ళీ దరఖాస్తులు తీసుకోవలసిందిగా ఆదేశించారు. ఈ విషయములో ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, ఫీల్డ్ అసిస్టెంట్, కారోబార్ల సహకారం తీసుకోవలసిందిగా సూచించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి భుజారాం రమేష్ ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్‌లో ఎస్సీ ఎస్టీ సింగరేణి ఉద్యోగుల సంక్షేమ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కేంద్ర కమిటీ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధికి ప్రతి కార్మికుడు ఐక్యతతో ముందుకెళ్లాలని, ఈ నూతన సంవత్సరంలో కార్మికులందరూ కలిసికట్టుగా పనిచేసి అధిక ఉత్పత్తి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైజిఎం ఉదయ్ అర్జున్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, పిఈ ఉదయ్ భాస్కర్, వెల్ఫేర్ ఆఫీసర్ సాయి కృష్ణ, గంగారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 26 నుండి వాజపేయి శతజయంతి వేడుకలు

**సూర్య మంథని**



మంథని విద్యార్థి యువతవ ఆధ్వర్యం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలను ఈనెల 26 నుంచి ప్రారంభించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతి తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో కొండేల మారుతి బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో నిర్వహించే మాజీ ప్రధాని అటల్ బిహారీ బాజ్ పాయ్ శత జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో కరీంనగర్‌లో ఈరోజు ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలతో పాటు రక్త దాన శిబిరాలు, చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అటల్ బిహారీ వాజపేయి అభిమానులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత కొండపాక సత్య ప్రకాష్, రామగుడు మారతి పాల్గొన్నారు.

## ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం

**సూర్య మంథని**



మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)లో ప్రిన్సిపాల్ శ్రీనాథ్ అధ్యక్ష తన బుధవారం ఇండియ లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై కోట కిషోర్ బాబు విద్యార్థులకు పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు, విద్యా అవకాశాలు,పలు అంశాలుపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థి కి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురించి తెలియ చేయడమే కాకుం డా విద్యార్థులుకు ఎప్పుడు అందుబాటు ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ అయిన చాట్ బొట్ నంబర్, హెల్ప్ లైన్ నంబర్, వెబ్సైట్ ఉపయోగించి కెరీర్ పై మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ ప్రోగ్రాం ఎంతో ఉపయోగకరంగా ఉంది అని తెలిపినారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియా లిటరసీ ప్రాజెక్టు వారిని అభినందించడం జరిగింది. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యా యులు స్వామి, డాక్టర్ సుధాకర్, హెల్త్ సూపర్వైజర్ కృష్ణకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత బ్యానర్ల ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నీటిపా రుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా రోడ్డు భద్రతకు సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవిఐ రవికుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల దరఖాస్తుల స్వీకరణకే గ్రామ సభలు

**- జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేందర్, ఆర్డీఓ సురేష్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రభుత్వ పథకాల దరఖాస్తుల స్వీకరణకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని పెద్దపల్లి జిల్లా సివిల్ సప్లై అధికారి, రామగిరి మండల స్పెషల్ ఆఫీసర్ బి. రాజేందర్,మంథని ఆర్డీవో కాస బోయిన సురేష్‌లు అన్నారు. రామగిరి మండలం లో పలు గ్రామంలో బుధవారం జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో వారు పాల్గొన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ గృహ పథకం, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా పథకాల గురించి ప్రజలకు తెలియజేయడానికి గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు లు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ గ్రామ సభలు



ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల అందుతాయని అన్నారు. రామగిరి మండలంలోని వెంకట్రావు పల్లి, కలవచర్ల, పెద్దంపేట ముస్త్యాల,ఆదివారం పేట, లద్నాపూర్ గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు జరిగాయి. అధికారులు గ్రామ సభలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ సభలు ప్రశాంతంగా జరిగే విధంగా పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు చేశారు. నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను గ్రామ సభలో చదివిన పిదప ప్రత్యేక అధికారి సంతకంతో గ్రామ సభ మినిట్స్ లో నమోదు చేసి, వాటిని ఎటువంటి తప్పులు లేకుండా ఆన్లైన్ లో నమోదు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. గ్రామ సభలలో మంథని డిఎల్పీఓ కొమ్మెర సతీష్, ఎంపీడీఓ బద్రి శైలజా రాణి, తహసీల్దార్ బోర్కరి రామచందర్ రావు, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఎంపీఓ దేవరకొండ ఉమేష్, మండల వెటర్నరీ డాక్టర్ వై. దుర్గా ప్రసాద్ రెడ్డి, గ్రీడ్ ఏఈ వాసవి, ఏ.ఈ మర్రి శృతి, ఆర్.ఐ కే. మహేష్, రవి శంకర్, పంచాయతీ సెక్రటరీ చిలగాని శ్రీధర్ గ్రామ సభలలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడాకారిణికి ఆర్థిక సహాయం చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య, ధర్మారం**

ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులువిద్యతో పాటు క్రీడలలో ధర్మారం మండలం పేరును రాష్ట, జాతీయ స్థాయిలో నిలుపుతున్నారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ ద్వారా తెలుసుకున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎంతో సంతోషానికి లోనై నేనే స్వయంగా క్రీడాకారులను కలుసుకుంట అని చెప్పి, నిన్న మంగళవారం రోజు స్థానిక ధర్మారం ఆదర్శ పాఠశాల కు విచ్చేసి 4 గురు జాతీయ స్థాయి క్రీడాకారులకు మరియు 30 మంది రాష్ట్ర స్థాయి క్రీడాకారులకు అభినందనలు శుభాకాంక్షల తెలపటం జరిగింది. ఇందులో భాగంగా జాతీయ స్థాయికి సెలెక్ట్ ఐన బండి వైష్ణవి యొక్క నిరుపేద ఆర్థిక పరిస్థితిని గ్రహించి, ఈ నెల 24



నుంచి 27 వరకు మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి అండర్ 19 స్లఫ్ సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొంటుందని తెలుసుకొని ధర్మపురి నియోజక వర్గ విద్యార్థులను,క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎల్లవేళలా క్రీడాకారులకు అండగా ఉంటానని తెలిపి వైష్ణవి కి క్రీడా దుస్తులు, ప్రయాణ ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఇస్తా అని సభాముఖంగా మాట ఇవ్వటం జరిగింది ఇచ్చిన మాటను నిలబెట్టుకుని బుధవారం రోజు క్రీడాకారికి ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా ఆర్థిక సాయం అందచేయటం జరిగింది.అదేవింగా ధర్మారం ఆదర్శ పాఠశాలకు సంబంధించన క్రీడా మైదానాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని,పాఠశాల ఆవరణలో క్రీడాకారులకు ఉపయోగపడే ఓపెన్ జిమ్ము ను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, ఉపాధ్యాయ బృందం వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య మేకల సంజీవ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త నరసింహం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్లు కాదే సూర్యనారాయణ,పాలకుర్తి రాజేశం గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంపెల్లి రాజేశం, ఈదుల శ్రీనివాస్, ఓరెం చిరంజీవి, దేవేందర్ రెడ్డి, కంసాని ఎల్లయ్య పాల్గొన్నారు.

## రైతులకు రూ.50 లక్షల రుణమాఫీ "చేతికి" అందేనా !

**- ఆందోళనలో 54 మంది రైతులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కొందరు రైతులకు అందక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని ప్రకటించారు. దీనిలో భాగంగా ఇప్పటికే నాలుగో విడతల రుణమాఫీ లిస్ట్ వచ్చింది. పలువురు రైతులకు రుణమాఫీ జరిగింది. తిరిగి రుణాలు కూడా తీసుకున్నారు. కాగా పెద్దపల్లి జిల్లాలో పలు బ్యాంకులలో మొదటి, ఇతర లిస్టులలో పేర్లు వచ్చాక, రైతులకు ఇప్పటికే రుణమాఫీ అందలేదు. రత్నాపూర్ గ్రామ పరిధిలోని సెంటినరీ కాలనీ కేడిసిసి బ్యాంకులో సుమారు 54 మంది రైతులకు రుణమాఫీ పేపర్ల మీద పేరు వచ్చినప్పటికీ, అకౌంట్లో జమ కాలేదు. లిస్టులో రుణమాఫీ వచ్చిన రైతులకు సంబంధించి అకౌంట్ లు క్లోజ్ అవ్వడంతో, రుణమాఫీ డబ్బులు వెనుకకు వెళ్లినట్లు తెలిసింది. సదర్ బ్యాంక్ లలో అధికారులు అకౌంట్ ను క్లోజ్ చేశారా! అవే క్లోజ్ అయ్యాయా! రైతులు క్లోజ్ చేసుకున్నారా! అనే విషయంలో ఎలాంటి క్లారిటీ లేదు. కొందరు రైతులు గత ఆరు నెలలుగా చెప్పులు అరిగేలా సదరు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రేపు, మాపు అంటూ అధికారులు దాట వేస్తున్నారు. వ్యవసాయ అధికారులను అడిగితే మా దగ్గర ఎలాంటి పొరపాటు జరగలేదని సమాధానం చెబుతున్నారు. కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అడిగితే కూడా వారు పట్టించుకోవడం లేదు. ఈ విషయంలో మంగళవారం బ్యాంకు ముందు రైతులు ధర్నా చేసిన విషయం విదితమే. తదనంతరం రామగిరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అయిన అధికారుల నుండి ఎటువంటి స్పందన లేదు. మరో మారు రైతులు ఆందోళనకు సిద్దమవుతున్నారు.

## అల్లూరు గ్రామంలో గ్రామ సభ

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**



బుధవారం రోజున ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక కార్య క్రమం నిర్వహించ డం జరిగింది 18వ డివిజన్ అల్లూరు గ్రామంలో మర్రిచెట్టు వద్ద ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం డివిజన్ సభ ఏర్పాటు చేయగా మున్సిపల్ అధికారులు లబ్ధిదారుల వివరాలను తెలియపరిచారు డివిజన్ మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ లబ్ధిదారుల ఎంపికకు శ్రీకారం చుడుతుంది లిస్టులో పేర్లు రాని వారు కూడా మళ్లీ ఈ నెల 24 వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కాంగ్రెస్ సర్కార్ కనిపించింది గత పది సంవత్సరాల టీఆర్ఎస్ హయాంలో ఏ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సర కాలంలో కొత్త రేషన్ కార్డు లబ్ధిదారుల జారీ ప్రక్రియ నిర్వహించామన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు చేరేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మార్కరాజు, 8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్, డివిజన్ ఇంచార్జ్ దేవనపల్లి చక్రపాణి, సాదుల శ్రీనివాస్, పూజారి రాకేష్, మేకల అజయ్, రేషవేని కేశవులు, బొల్లం రాజు, బాలసాని కుమార్, మైనార్టీ అప్సర్, ధోని, మల్లేష్, నరేష్, బల్దియా అధికారులు అంజయ్య భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం దేశాయిపేట ముచ్చర్ల రాజేశ్వ రరావు కాలనీ దమ్మన్నపేట శ్రీ గాద గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా పథకాలు రేషన్ కార్డులు అర్హులందరికీ అందుతా యని ఎవరు ఆందోళన చెందవద్దని అధికారులు గ్రామ సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భూపతి, ఎంపీడీవో రాజేందర్, ఎంపీఓ రాజేశ్వర్, డిప్యూటీ తాసిల్దార్ అపర్ణ రెడ్డి, ఏపీఓ అరుణ,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**- హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని హుజురాబాద్ మోటార్ వెహి కల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం సింగాపూర్‌లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా కిట్స్ కాలేజీలో బస్సుల ను తనిఖీ చేశారు. బస్సులను పరిశీలించి బస్సుల కండీషన్‌తో పాటు బస్సు పత్రాలు, డ్రైవర్ల సామర్థ్యం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ విద్యా సంస్థలకు చెందిన బస్సులను నిబంధనలకు అను గుణంగా నడిపించాలని, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫి కెట్, పర్మిట్, పన్ను చెల్లింపు రసీదు, పొల్యూషన్ అండ్ కంట్రోల్ సర్టిఫికె ట్‌తో పాటు డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, డ్రైవర్ ఫొటోను తప్పనిసరిగా బస్సులో ఏర్పాటు చేయాలని అన్నారు. బస్సుల్లో అత్యవసర ద్వారాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, సైడ్ అద్దాలు ఉండేలా చూసుకోవాలని, పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించరాదన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ గుర్రం శ్రీకాంత్ గౌడ్, డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

## వారసంత ప్రారంభం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారసంతా (అంగడి)ను మాజీ సర్పంచ్ పంజాల అనూష సతీష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసంతకు వచ్చే వ్యాపారులకు ఎలాంటి రుసువు తీసుకోవడం లేదని అన్నారు. గతంలో వీణవంక మండలంలో పోతిరెడ్డిపల్లి వారసంతను ప్రారంభించడం వల్ల కొండపాక, గోవిందాపూర్ గ్రామాలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలకు అందుబాటులో కూరగాయలు, నిత్యవసర వస్తువులు అంగడిలో కొనడం ద్వారా అతి తక్కువ ధరలో లభిస్తాయి అనే ఉద్దేశంతో వారసంతను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. చుట్టు పక్కల ప్రజలు, వ్యాపారులు ఈ వారసంతకు వచ్చి విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ కోరారు. వారసంతకు వచ్చి ప్రజలకు, వ్యాపారులకు టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సంతకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలవకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామపంచాయతీ పాలక వర్గం, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలకుల వీధి గుండాల ప్రజా ప్రతినిదులు తీరు దురదృష్టకరం

**- మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ డి.సంపత్**

**సూర్య, కరీంనగర్ టౌన్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మనను పాలిస్తున్న రాజకీయ నాయకులు వీధి గుండాల ప్రవర్తిస్తున్న తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందనీ మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ డి.సంపత్ ఆవేదన వ్యక్తం చేశారు.పదవుల కోసం ప్రజల సమస్యలను వదిలేసి అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష నాయకులు అసెంబ్లీ సాక్షిగా పోట్లాడుతున్న తీరును చూస్తే వారు ప్రజా సమస్యలను వదిలేసి వీధి గుండాలను మరిపించేలా ఒకరిపై ఒకరు అభియోగాలు పోలీస్ కేసులు దాడులు చేసుకుంటున్న తీరు రానున్న రోజుల్లో ప్రజలు ఎవరికి ఓటు వేసి గెలిపించాలో తెలియని అయోమయ స్థితికి తీసుకువెళ్తుంది. ఏ పార్టీ నాయకులైన ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతో నాయకులుగా ఎదగాలి తప్ప పదవుల కోసం అడ్డదారిలో డబ్బులు ఖర్చు పెట్టి గెలిచి వారి స్వలాభం చూసుకుంటూ రౌడీల్ల, గుండాల అరాచకాలు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, పబ్బం గడుపుకుంటున్నరు. గతంలో సినిమాలలో చూసిన సన్నివేశాలను మరిపిస్తూ ప్రస్తుత అసెంబ్లీ తో పాటు ప్రజా వేదిక వద్ద కూడా కుర్చీల కొరకు కోట్లాడుతున్న తీరు నాయకుల పట్ల అసహ్యాన్ని కలిగిస్తుంది. ఇలాంటి నాయకుల వ్యవహారాన్ని ఖండిస్తున్నాను అని అన్నారు.

# చారిత్రాత్మక నిర్ణయానికి ఎల్లుండే శ్రీకారం

- కరీంనగర్ లో 2,660 ఇండ్లకు ఇకపై ప్రతిరోజు 24 గంటలపాటు మంచి నీళ్ల సరఫరా
- తెలుగు రాష్ట్రాల్లో రోజంతా మంచినీరందించే నగరంగా రికార్డు సృష్టించనున్న కరీంనగర్
- ముఖ్య అతిథిగా రానున్న కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్
- కరీంనగర్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, మేయర్ సునీల్ రావు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజంతా మంచి నీళ్లను సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ సునీల్ రావు ఈ దిశగా తొలి అడుగు వేయబోతున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డు కాలనీ పరధిలోని 2,660 ఇండ్లకు ఇకపై ప్రతిరోజు 24 గంటలపాటు తాగునీటిని సరఫరా చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటి వరకు దేశంలోని ఒకటి, రెండు పట్టణాల్లో మాత్రమే ఇటీవల 24 గంటలపాటు తాగు నీటి సరఫరా ఇచ్చే కార్యక్రమాలు ప్రారంభయ్యాయి. చండీగఢ్ లోని మణిమజ్రా పట్టణంలో గత ఏడాది ఆగస్టులో 24/7 గంటలపాటు తాగునీటిని సరఫరా చేసే కార్యక్రమాన్ని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల్లోని ఏ పట్టణంలో కూడా 24 గంటలపాటు నిరంతరాయంగా మంచి నీటిని సరఫరా చేస్తున్న దాఖలాల్లేవు. కరీంనగర్ ఆ రికార్డును సాధించబోతోంది.ఎల్లుండి (ఈనెల 24న) కరీంనగర్ కార్పొరేషన్ లో పైలెట్ ప్రాజెక్టు కింద ఐదు డివిజన్లో 4,055 ఇళ్లకు 24 గంటల పాటు తాగునీటిని అందించాలనే ఆశయం నెరవేరడానికి అంకురార్పణ జరగబోతోంది. ఈ కార్యక్రమానికి కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ముఖ్య అతిథిగా రానున్నారు. ఈ సందర్భంగా ఖట్టర్ 2,200 ఇళ్లకు 24 గంటల పాటు తాగునీటిని అందించే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆ తరువాత కొద్ది రోజుల్లోనే హౌజింగ్ బోర్డులో పరిధిలోని 4,055 ఇండ్లకు నిరంతరాయంగా మంచి నీళ్లు సరఫరా కానున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో నగర మేయర్ సునీల్ రావు ఆధ్వర్యంలో రూ.18 కోట్ల వ్యయంతో చేపట్టిన నిరంతరాయ మంచి నీటి సరఫరా పనులన్నీ పూర్తయ్యాయి. తద్వారా తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువ ఇళ్లకు 365 రోజులపాటు తాగునీటిని అందించిన కరీంనగర్ కార్పొరేషన్ కు దక్కబోతోంది. దీంతోపాటు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను కూడా మనోహర్ లాల్ ఖట్టర్ ప్రారంభించబోతున్నారు.అందులో భాగంగా అంబేద్కర్ స్టేడియంలో రూ.22 కోట్లతో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, అనుబంధ పనులను, రూ.8.2 కోట్లతో మల్టీపర్పస్ స్కూల్ లో చేపట్టిన పార్క్ పనులను, రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన రాజీవ్ పార్క్ అభివృద్ధి పనులను, నగరంలోని ఆంబోతు వీర్యం కేంద్రం వద్ద పద్మా నగర్ లో రూ.14 కోట్లతో నిర్మించిన 'ఇంటిగ్రేటెడ్ మార్కెట్' భవనాన్ని, రూ.10.2 కోట్లతో నిర్మించిన స్మార్ట్ క్లాస్ రూమ్ ను, సుభాష్ నగర్ పాఠశాలలో రూ.10.2 కోట్లతో నిర్మించిన స్మార్ట్ డిజిటల్ క్లాస్ ను కేంద్ర మంత్రులు ఖట్టర్, బండి సంజయ్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. మరోవైపు కరీంనగర్ బైపాస్ రోడ్డు వద్దనున్న డంప్ యార్డ్ తో స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రజల పడుతున్న ఇబ్బందులను దూరం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంకల్పించారు. అందులో భాగంగా ఎల్లుండి కరీంనగర్‌కు వస్తున్న మనోహర్ లాల్ ఖట్టర్ ను డంప్ యార్డ్ ను సందర్శించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా డంప్ యార్డ్ నుండి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధిగమించేలా కేంద్ర మంత్రులు ఒక ప్రకటన చేసే అవకాశాలున్నాయి. దీంతోపాటు తొలిసారి హర్యానా మాజీ సీఎం, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కరీంనగర్ వస్తుండటంతో... హౌజింగ్ బోర్డు కాలనీలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా హాజరుకానున్నట్లు అధికార వర్గాలు తెలిపారు. మరోవైపు కరీంనగర్ సమగ్ర అభివృద్ధి కోసం మరిన్ని ప్రణాళికలను రూపొందించిన బండి సంజయ్, సునీల్ రావు వీటి అమలు కోసం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహకారం కోరనున్నట్లు సమాచారం.



## వ్యక్తిని హత్య చేసిన కేసులో ఐదుగురు అరెస్ట్ రిమాండ్

**- కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి వెల్లడి**

**సూర్య కామారెడ్డి క్రైమ్**



భూ తగాదాల్లో సొంత అన్నదమ్ముల తో పాటు మరికొందరు కలిసి పథకం ప్రకారం వ్యక్తిని హత్య చేసిన కేసులో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి తెలిపారు.బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్య కేసు వివరాలను వెల్లడించారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం అన్నారంలో ఈనెల 19న ఒక వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం రాగా సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా అన్నారం గ్రామానికి చెందిన పొక్కిలి రవి అనే వ్యక్తి నీ హత్య చేశారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ప్రత్యేక బృందాల ద్వారా కేసును దర్యాప్తు చేయగా హత్య చేసిన అన్నారం గ్రామానికి చెందిన పొక్కిలి కిష్టయ్య పొక్కిలి కిషన్ షేక్ ఆఫీస్ చాకలి రాకేష్ పొక్కిలి సత్యవ్వలు పథకం ప్రకారం రవిని హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు తమ విచారణలో వెల్లడైందని ఏఎస్పీ తెలిపారు.వారిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు.వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన ఒక సుత్తి ఒక కర్రతో పాటు వారి వద్ద ఉన్న రెండు మోటార్ సైకిల్లు ఒక గొలుసు ఐదు ఫోన్లు 15 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు పరిచినట్లు ఏఎస్పీ చైతన్య రెడ్డి వెల్లడించారు.ఈ కేసును చేదించిన వారిలో కామారెడ్డి రూరల్ సిఐ రామన్ రామారెడ్డి ఎస్ఐ నరేష్ ఏఎస్ఐ రవీందర్ క్రైమ్ టీం సిబ్బంది రవికిరణ్ సాయిలు, రాజు, రమేష్ లను జిల్లా ఎస్పీ సింధు శర్మ ఏఎస్పీ చైతన్య రెడ్డి అభినందించారు.

## రవాణా శాఖ హెూమ్ గార్డ్ అభినందించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి**



టాటా సంస్థ నిర్వహించిన ముంబై అంతర్జాతీయ మారతాన్ పోటీల్లో నాల్గొవ స్థానంలో నిలిచి ప్రతిభ కనపరిచిన రవాణా శాఖ హెూంగార్డ్ అశోక్ ను కామారెడ్డిజిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి సమక్షంలో అభినదించారు.ఇట్టి కార్యక్రంలో జిల్లా రవాణా అధికారి శ్రీ కె.శ్రీనివాస్ రెడ్డి హెూంగార్డ్ అశోక్ గుగ్గిళం ని ఉద్దేశిస్తు పదుల సంఖ్యలో అంతర్జాతీయ మారతాన్లో మరియు అథ్లెటిక్స్ పోటిల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన తనని హెూంగార్డ్ నుంచి సూపర న్యూమేరి ద్వారా కానిస్టేబుల్‌గా పదోన్నతి కల్పించటానికి ఉన్న అవకాశలని పరిశీలించాలి అని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.తనని ఎల్లవేళలా వెన్నుతట్టి ప్రోత్సహించిన కె శ్రీనివాస్ రెడ్డి గారికి, రవాణా శాఖ సిబ్బందికి మరియు తన ప్రతిభ ని గుర్తించి అభినదించిన కామారెడ్డిజిల్లా కలెక్టర్ గారికి అశోక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు ఇ ఉత్సాహంతో మరిన్ని విజయాలు సాధించటానికి ప్రయత్నిస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎం వి ఐ లు జంగిటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీవో కార్యాలయంలో రహదారి భద్రత మాసోత్సవాలు

**సూర్య కామారెడ్డి**

రోడ్డు మీద నడిచే పాదాచారులు వాహనాల రాకపోకలు గమనించిరోడ్డు దాట్టడానికి అప్రమత్తంగా వ్యవహారించాలి అని. ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులకి హెల్మెట్ నీ ధరించటం వాళ్ల అరికట్టాకలిగే ప్రమాదాలగురించి చైతన్య పరచాలి అని జిల్లా రవాణా శాఖ అధికారి కె. శ్రీనివాస రెడ్డి అన్నారు. రవాణా శాఖ కార్యాలయంకి వచ్చిన అర్జీదారులని ఉద్దేశించి రహదారి భద్రత మాసోత్సవలలో భాగంగా చేశారు.

## అయోడిన్ లోపంపై విద్యార్థులకు అవగాహన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అయోడిన్ లోపం అనర్థాలపై బుధవారం చొప్పదండి మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాల, రుక్మాపూర్ లోని కస్తూరిబా గాంధీ పాఠశాల, మోడల్ స్కూల్ లోని విద్యార్థులకు ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పిల్లల చురుకైన జీవితానికి సమతుల్య ఆహారం అవసరమని శ్రేయస్సుకు మూల స్తంభం అని, సమతుల్య ఆహారం ద్వారా విటమిన్లు, ఖనిజాలు యాంటీ ఆక్సిడెంట్లు అందుతాయని జిల్లా కో ఆర్డినేటర్ మిట్టపల్లి లిటిల్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వాతి, భార్గవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ఏర్పాటుకు లక్ష రూపాయల విరాళం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కొరకు తనుశ్రీ ఇన్రా మార్కెటింగ్ డెవలప్మెంట్ చైర్మన్ ఎలుక సంతోష్ తన వంతుగా లక్ష రూపాయలు తెలంగాణ రాష్ట్ర పౌరాసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు చెక్కును విరాళంగా అందజేశారు.. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, తిమ్మాపూర్ మండలం మాల మహానాడు అధ్యక్షులు ఎలుక రాజు, తనుశ్రీ ఇన్రా డెవలపర్స్ డైరెక్టర్లు నేరెళ్ల స్వామి, అజయ్, నరేష్,జ్యోతి, అంబేద్కర్ సంఘం నాయకులు,కాంగ్రెస్ నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు 30 వేల విరాళం అందజేత

**సూర్య ఎల్లారెడ్డి.**



ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన గుడిపల్లి సంగమేశ్వర్ రెడ్డి పంచాయతీ రాజ్ శాఖలో పని చేస్తున్నారు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా బుధవారం పాఠశాల అభివృద్ధికి రూ 30 వేల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిల్లల మర్రి శివ నరసింహారావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని క్రమశిక్షణతో మిగిలి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు, అనంతరం అదే గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కొరకు 5వేల ఆర్థిక సహాయం చేశారు. ఆయనతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల బాలికల పాఠశాలను రాత్రి ఆకస్మిక తనిఖీ

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి గిరిజన గురుకుల బాలికల పాఠశాల కళాశాల విద్యార్థినిలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి కే హరిత అన్నారు. బుధవారం సాయంత్రం ఏడున్నర గంటలకు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల కలశాలను తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణ కిచెన్ రూం విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం భోజనం వివరాలను మరియు పాఠశాల మౌలిక వసతులను విద్యార్థులతో మాట్లాడి నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం తో 100% ఉత్తీర్ణత అయ్యేలా విద్య అందించాలని తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాడ సావిత్రి, వైస్ ప్రిన్సిపాల్ ప్రమీల, పుష్ప, అనురాధ పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

## - ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా అమలు చేస్తాం - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..బుధవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ..మీ ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగ అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నామని తెలిపారు.. ఈ నెల 26 నుండీ నాలుగు పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.. ప్రజా పాలన సమయంలో మీరు చేసుకున్న ఈ రోజు చదివిన దానిలో మీ పేరు లేనప్పటికీ గ్రామ సభలలో మళ్ళీ ధరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు..పది సంవత్సరాలుగా పేద ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూశామని అయిన గత ప్రభుత్వం ఒక్క కార్డు కూడా ఇవ్వలేదన్నారు.. రేషన్ కార్డులు ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు..గ్రామసభల్లో నూతంగా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.. లబ్ధిదారులను ఎంపిక చేసి ఈ నెల 26వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో లాగా నాలుగు గోడల మధ్య ఉండే ఎంపిక ప్రక్రియ కాదు ప్రజల మధ్య చర్చించి నిజమైన అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.. ఈ నెల 26 నుండీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని



అన్నారు. రేషన్ కార్డుల్లో పేరు లేని వారు ఈ నెల 21 నుండీ 24 వరకు గ్రామ సభలో తమ తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు..రైతు భరోసా కింద ఏడాదికి ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందన్నారు. జనవరి 16 నుంచి జనవరి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జనవరి 21 నుంచి జనవరి 24 వరకు గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాలను జనవరి 26 నుంచి అమలు చేయడం జరుగుతుందన్నారు.ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు..మన ప్రాంతంలో అదనంగా ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నరు.. రెండవ దశలో స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కూడ మంజూరు చేయడం జరుగుతుందన్నారు..రైతులందరికీ ఏక కాలంలో ఋణ మాఫీ చేశామన్నారు.. ధాన్యాన్ని గతంలో వరి ధాన్యం ఎలా కొనుగులు చేశారో మొన్నటి సారి ఎలా కొనుగులుచేశారో రైతులు తెలుసుకున్నారు..త్వరలోనే కోనరావుపేట మండల పరిధిలోని నాలుగు బ్రిడ్జిల నిర్మాణం చేపడుతామని తెలిపారు.. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన మాటకు కట్టబడి ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.అలాగే మండలంలోని ధర్మారం ప్రజాపాలన గ్రామసభ రసాభాసగా సాగింది.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న మంజూరు చేయకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.కొద్దిసేపు వాగ్వాదం చేసుకోగా అధికారులు సముదాయించి గ్రామసబను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య , వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ , తహసిల్దారు విజయ ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , భాషెట్టి నాగరాజు, అజీమ్ పాషా, వాల్య నాయక్, వెంకన్న, నాగభూషణం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, సెస్ మాజీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, గొట్టే రుక్మిణి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అంజవ్వ, నాయకులు చేపూరి గంగాధర్, పెంతల శ్రీనివాస్, మానకసత్యం, సదానందం, మహిళలు నాయకులు పాల్గొన్నారు.

# మీ క్షేమమే.. మా కర్తవ్యం



## - సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 01.**

ప్రజల క్షేమమే మా నిరంతర కర్తవ్యమని, నేటి సమాజంలో ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై సులువ వెంకటేష్ అన్నారు. మంగళవారం రాత్రి కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల ఊషన్నపల్లిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాల్లో గుడుంబా తయారు చేసిన, అమ్మిన కేసులు నమోదు చేస్తామని, గుడుంబా తయారీకి వ్యర్థ పదార్థాలతో కుళ్లిపోయిన వాటితో గుడుంబా తయారు చేస్తారని అది తాగడం మూలంగా అనారోగ్యాల బారిన పడతారన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే వారిని సెల్ఫోన్లో బంధించి, పోలీసులకు సమాచారం అందించాలన్నారు. దొంగతనాలు చేసే వ్యక్తులు ముందుగా గ్రామంలోకి వచ్చి రేక్కీ నిర్వహిస్తారని ఆ తర్వాతనే దొంగతనాలు చేయడానికి వస్తారని వారిని ఫోటోలు తీయడం వల్ల వారు ఊరిలోకి రావడానికి జంకుతారన్నారు. దొంగలను పట్టించడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని, గ్రామస్తుల సహకారంతో గ్రామాల్లో, అదేవిధంగా దుకాణ యజమానులు వారి షాపుల ముందు తప్పనిసరి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ తీసుకోవాలని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని అలాగే మైనర్ పిల్లలు ట్రాక్టర్లు నడిపితే కేసులు నమోదు చేస్తామని, వారు చేసే ప్రమాదాలకు తల్లిదండ్రులే బాధ్యులవుతారన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెట్, వాహనం యొక్క కాగితాలు తప్పనిసరిగా వెంబడి ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, కేవైసీ, మీరు లాటరీ గెలిచారని, ఓటీపీ అడిగిన ఎవరికి చెప్పవద్దని, ఫోన్ నెంబర్ కు లింకు పంపి ఓపెన్ చేయండి అని చెప్పినా చేయవద్దని, నమ్మి చేస్తే ఎకౌంట్లో డబ్బులు మాయమవుతాయన్నారు. కొత్త నెంబర్ నుండి ఎకౌంట్లోకి ఫోన్ పే ద్వారా డబ్బులు వస్తే ముందు తప్పు నెంబరు కొట్టి, తరువాత అసలు నెంబర్ ద్వారా చెక్ చేసుకోవాలన్నారు. ఎకౌంట్లో ఉన్న డబ్బులు ఒకవేళ పోతే వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. అలాగే రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలలో గొడవలు పడినా, డబ్బులు పంచినా కేసులు నమోదు చేస్తామన్నా రు. ముఖ్యంగా యువత నేరాలకు దూరంగా ఉండాలన్నారు. పోలీసులు నిరంతరం ప్రజల శ్రేయస్సోసమే పనిచేస్తారని, ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ సమావేశానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం గ్రామ లక్కమారి సంఘం అధ్యక్షులు ముస్కు దేవయ్య మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎస్సై వెంకటేష్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీస్ ఆఫీసర్ పెరుక ఆనంద్, కానిస్టేబ ఎల్ చక్రవర్తి, ఆయా పార్టీల నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న గ్రామ, వార్డు సభలు

**సూర్య, హుజురాబాద్**

ప్రజా పాలన కార్యక్రమం రెండవ రోజు బుధవారం హుజురాబాద్ మండలం, పట్టణంలో కొనసాగింది. హుజురాబాద్ పట్టణంలో 15 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించగా పలు వార్డుల్లో రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం పలువురు లబ్ధిదారులు తమ పేర్లు లేవని అధికారులకు విన్నవించుకున్నారు. పలు వార్డుల్లో అధికారులు పేరు లేకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చని వారికి సర్దిచెప్పారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో జరిగిన గ్రామ సభలో పలువురు గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లిస్టులో తమ పేరు లేకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక, కమిషనర్ సమ్మయ్య, తహశీల్దార్ కనకయ్య, ఎంపీడీవో సునీత, ఎంపీఓ సాగి సతీష్ కుమార్, పలువురు అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా

## - బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరమే లక్ష్యంగా పనిచేస్తానని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య అన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనను ప్రకటించిన తరువాత బుధవారం కొమరవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకున్న అనంతరం మొదటిసారిగా పెద్దపల్లిలోని తన స్వగ్రామం బంధం పల్లి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులను మహోన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తానని అన్నారు.ఉపాధ్యాయుల పట్ల శాపంగా మారిన 317 జీఓ రద్దు చేయాలని ఆనాడు నేటి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆద్వర్యంలో ఉధృత పోరాటం చేయడంతో పరిష్కార దిశగా అడుగులు పడ్డాయని గుర్తు చేశారు. రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయులు అధ్యాపకులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో మల్క రాజేశం, శిలారపు పర్వతాలు, కావేటి రాజగోపాల్, రాజన్న పటేల్, ఉప్పు కిరణ్, రాజం మహంత కృష్ణ, సత్యనారాయణ, వేల్పుల రమేష్, కారంగుల శ్రీను, సతీష్, శంకర్, అంజయ్య, పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమానికి సిద్ధం.

## - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో మాదిగలు, ఉప కులాల ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్లో నిర్వహించే వేల గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమం సన్నాహక సదస్సును పెద్దపెల్లి పట్టణంలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మందకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతుగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పించిందన్నారు. వర్గీకరణను రాష్ట్రాలలో జనాభా ప్రాతిపదికన అమలు చేయాలని తెలిపిందని తీర్పించి ఇన్ని రోజులైనా రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేయకపోవడం పై ఆయన రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ అములు చేయాలని డిమాండ్ చేశారు.అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇస్తున్న కాక వెంకట స్వామి కుటుంబం దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు.వర్గీకరణను అడ్డుకుంటే మీ పదవులు ఉండవని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే 58 కులాలకు మేలు జరుగుతుందన్నారు. వర్కీరణను అడ్డుకుంటే మాదిగలే ఎక్కువ నష్టపోతారన్నారు. లక్ష డబ్బులు వేలాది గొంతుకుల కార్యక్రమానికి మాదిగలు ఉప కులాలు భారీగా తరలిరావాలని ప్రతి ఇంటి నుండి ఒక డప్పు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డప్పు కళాకారుల పాటలు నృత్యాలు ఆకట్టుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే లు కాసిపేట లింగయ్య, బొడిగ శోభ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప , మాజీ జెడ్పిటిసిలు తగరం సునీత, శంకర్ లాల్, లంక సదయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు అక్కపాక తిరుపతి, ఆసంపల్లి వాసు, బోయిని కొంరయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి రాజకీయ యుద్ధభేరిని జయప్రదం చేయాలి

**సూర్య, హుజురాబాద్**

ఫిబ్రవరి 2న వరంగల్ లో జరిగే బిసి రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలని బిసి సంఘం నాయకుడు బత్తుల సిద్దేశ్వర్ అన్నారు. బుధవారం రాత్రి హుజురాబాద్ పట్టణానికి బిసి యుద్ధభేరి విజయవంతం చేయడానికి సైకిల్ యాత్ర చేరుకుంది. అంబేద్కర్ చౌరస్తా వద్ద వారు మాట్లాడుతూ బిసి లు అధిక సంఖ్యలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి పటేల్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఐకెపి ట్రాక్టర్ కోర్టు కేసులో

# నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏపిఎం

### - యో...చూస్కోబిడ్ల - అనుకున్నది ఒక్కటి అయింది ఒక్కటి

**01) సూర్య మల్లాపూర్**

గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న సన్నకారు రైతుల సౌకర్యార్థం టి సెర్ప్ ద్వారా మండల మహిళా సమాఖ్య ఆద్వర్యంలో ఆధునిక వ్యవసాయ పనిముట్లను మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాలకు తక్కువ అద్దెకు ఇవ్వాల్సిందిగా మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో కస్టమ్ హైరింగ్ సెంటర్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే మల్లాపూర్ మండల శ్రీ కనక సోమేశ్వర మండల మహిళా సమాఖ్య నుండి తేదీ 21 ఎప్రిల్ 2023న మండలంలోని ముత్యంపేట్ గ్రామనికి చెందిన వేంకటేశ్వర సంఘ సభ్యురాలుకి నియమనిబంధనలతో లీజ్ కి ఇవ్వడం జరిగింది. కాగా వ్యవసాయ రంగానికి ఉపయోగించాల్సిన ట్రాక్టర్ లో ఇటీవల అక్రమంగా ఇసుకను తరలిస్తూ పోలీసులకు పట్టుబడగా కేసు నమోదు చేసి కోర్టు కి తరలించినట్లు సమాచారం.

**- నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏపిఎం**

ఐకెపి కార్యాలయ విధి నిర్వహణ ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను ప్రజలకు కల్పించుట, కార్యనిర్వహణ పూర్తి భాద్యత ఏపిఎం నిర్వర్తించాల్సి వుండగా మండలంలో ఏపిఎం గా బాధ్యతలు చేపట్టి సంవత్సర కాలం కావస్తున్న విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చాలనే వున్నాయి. అద్దె కి ఇచ్చిన ట్రాక్టర్, బకాయిల చెల్లింపు సమైక్య సమావేశం నిర్వహించి అవగాహన కల్పించి ఇతరులకు కూడా అవకాశం కల్పించాల్సి వుండగా గత కొంతకాలంగా పట్టిపట్టనట్లు వ్యవహరిస్తు కనీసం బకాయిల చెల్లింపుకై చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ట్రాక్టర్ కేటాయింపు పునరుద్దరణ (రిన్వల్) చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది.


ఒప్పంద పత్రము




**- యో.. చూస్కోబిడ్ల**

ప్రతీసారీ ఒక్కరికే అద్దెకు ఇవ్వడం.. బకాయిలు చెల్లించకపోయిన చర్యలు తీసుకోకపోవడం పై నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి ఏపిఎం దేవరాజ్ ను వివరణ కోరగా ఒక్క రోజు గడువు కోరుతూ హుటాహుటిన ఓ ఒప్పంద పత్రం పై సదరు సంఘ సభ్యురాలి సంతకంతో ధ్రువీకరించిన ఒప్పంద పత్రాన్ని చూపించారు. విడ్డూరం ఏంటంటే ఏపిఎం నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు సంవత్సర కాల పరిమితి పత్రాన్ని ఒకేరోజులో సృష్టించి తేది 21ఎప్రిల్ 2024 శుక్రవారం రోజు ఒప్పంద పత్రాన్ని రిన్వల్ చేసినట్లు ధ్రువీకరణ పత్రాన్ని చూపిస్తూ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. కాని తేది 21 ఏప్రిల్ 2024న ఆదివారం కావడంతో తాను సృష్టించిన రిన్వల్ పత్రమే తన నిర్లక్ష్యపు విధులకు అద్దం పట్టినట్లు అయింది. కాగా జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపంతోనే మండల స్థాయి అధికారుల విధి నిర్వహణ నామ్కెవస్తే నడుస్తోంది అని తెలుస్తుంది. ఇంత జరిగినా ఉన్నతాధికారులు స్పందిస్తారా..? క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాలి.

## అనాధ చిన్నారులకు చేయూత

**- ఆర్థిక సాయం చేసిన సాఫ్ట్ వేర్ అక్కా చెల్లెళ్ళు**

**సూర్య కొడిమ్యాల**



నాలుగు నెలల వ్యవధిలో తల్లితండ్రులు చనిపోవడంతో ఆ చిన్నారులు అనాథలుగా మారారు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు గా పనిచేసే ఇద్దరు అక్కాచెల్లెళ్లు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పయ్యపల్లి గ్రామానికి కి చెందిన భార్యాభర్తలు కొత్తపల్లి కిషన్,పూజలు అనారోగ్యంతో మూడు నెలల వ్యవధిలో చనిపోయారు. వీరి మూడు సంవత్సరాల పాప దివ్య, ఆరు సంత్సరాల బాబు మణిదీప్ అనాథలుగా మారిపోయారు. పేదరికంలో ఉన్న నానమ్మ దగ్గర ఆశ్రయం పొందుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామం లోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యం సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న తన ఇద్దరు కుమార్తెలకు విషయం తెలపడంతో బుదవారం ముప్పై వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మరి కొంత మంది దాతల కొరకు కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**సూర్య మేడిపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు లక్ష డప్పులు వేయ్యి గొంతులు కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని ఫిబ్రవరి7న హైదరాబాద్ తరలి రావాలని ఇచ్చిన పిలుపుతో మేడిపల్లి మండల కేంద్రంలో మాదిగ కుల సంఘాల ముఖ్య నాయకులు ఏర్పాటుచేసిన సమావేశంలో మేడిపల్లి తెలంగాణ అంబేద్కర్ మండల ప్రెసిడెంట్ బంగారు దీపక్ కోరారు.రాజ్యాంగంలో పొందుపరచిన 59కులాలు అభివృద్ధి చెందాలని రిజర్వేషన్ షెడ్యూల్ కులాల లోని ఒక కులానికి పరిమితం అవుతున్న నేపథ్యంలో షెడ్యూల్ కుళాలలోని అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన రాజ్యాంగ ఫలాలు అందాలనే సామాజిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణ చేయాలని మంద కృష్ణ మాదిగ చేసిన పోరాటాల ఫలితంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కు కట్టుబడి వర్గీకరణను అమలు చేయాలని మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు తో మండలంలోని ప్రతి ఒక్క మాదిగ బిడ్డ ఫిబ్రవరి7న హైదరాబాద్ తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ మాజీ ప్రెసిడెంట్ డప్పు ప్రేమ్ సాగర్,ప్రధాన కార్యదర్శి మకిలి సురేష్,ఎర్ర జగన్,ప్రణయ్,నితిన్, అజయ్,ప్రదీప్,నిఖిల్, రాకేశ్,చైతన్య, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం గుమ్లాపూర్ గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా జరిగిన" గ్రామసభ లో, జగిత్యాల జిల్లా డీ,ఆర్, డీఒ, రఘు వరన్, కోరుట్ల మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ , పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆయన అన్నారు.ఎవరైనా అర్హులు లబ్దిదారుల లిస్ట్ లో లేకపోతే ఈ రోజు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈరోజు నాలుగు ప్రభుత్వ పథకాలు ప్రారంభం అవుతున్నాయియని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడు సంగని శంకర్, నాయకులు ఉషకోలా పరమేశ్వర్,సూరినేని అరుణ్ రావు, భైకం గంగ మల్లయ్య, మంద రంజిత్, మరియు నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కొడిమ్యాల అభివృద్ధి కోసం శ్రమిస్తున్న తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమత నరసింహా రెడ్డి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని బస్టాండ్ ప్రాంతంలో స్త్రీలకు మరుగు దొడ్లు లేక మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు దయనీయమైన పరిస్తితి ఉంది అని మరుగు దొడ్లు వెంటనే మంజూరు చేయాలని, బస్టాండ్ అవుట్ గేట్ వద్ద బ్రిడ్జి నిర్మాణం కోసం మంజూరు చేయాలని, బస్టాండ్ సమీప ప్రాంతం లో రోడ్డు సరిగా లేనందున సీసీ రోడ్డు మంజూరు చేయాలని, మైనారిటీ ప్రజల కోరిక మేరకు కబ్రాస్తాన్ ప్రాంతంలో హైమాస్ లైట్ ఏర్పాటు చేయాలని, ఈద్గా చుట్టు కంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు మంజూరు చేయాలని బుదవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నీ కొడిమ్యాల తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమత నరసింహా రెడ్డి కలిసి వినతి పత్రాలు ఇచ్చి గ్రామ అభివృద్ధి గురి%శీ%చి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పదవి లో ఉన్నా లేకున్నా అహర్నిశలు కృషి చేస్తూ రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి మాత్రమే ఏకైక ఎజెండాగా నిరంతరం కష్టపడుతూ ప్రతి క్షణం కొడిమ్యాల గ్రామ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రేకులపల్లి రవీందర్ రెడ్డి,మండల బిజెపి అద్యక్షులు బండ నరసింహ రెడ్డి,సల్మాన్, కొడిమ్యాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది గ్రామాల్లో గ్రామసభలు

**- జాబితాలో పేర్లు రాకపోవడంతో అధికారులను నిలదీస్తున్న ప్రజలు**

**సూర్య నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని ఎనివి ఎది గ్రామాలలో బుధవారం ప్రజ వీపాలన గ్రామ సభను అధికారులు నిర్వహించారు. మండలంలోని నాగిరెడ్డిపేట, అక్కంపల్లి , బంజార తండా, బెజ్గం చెరువు తండా , మాటూర్, రాఘవ పల్లి, తాండూర్ , వాడి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో రైతు భరోస, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల పరిశీలన జాబితాను అధికారులు గ్రామ సభలో చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం, కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా తమ పేర్లు లబ్ధిదారుల జాబితాలో ఎందుకు రాలేవంటూ ఆయా గ్రామాలలో ప్రజలు అధికారులను నీలదీశారు. దీంతో జాబితాలో పేర్లు రాని వారు గ్రామ సభలో తిరిగి దరఖాస్తులు చేసుకోవాలనీ అధికారులు చెప్పడంతో ప్రజలు తిరిగి రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇళ్ల కోసం, రైతు భరోస కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారినణీ రత్నం, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ప్రభాకర్ చారి, డిప్యూటీ తహసిల్దార్ రాజేశ్వర్, స్థానిక ఎస్సై మల్లారెడ్డి, ఆర్ఐ ముహమ్మద్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## భర్త అదృశ్యంపై ఫిర్యాదు చేసిన భార్య

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

**సూర్య ఎల్లారెడ్డి**



భార్యాభర్తలు చిన్న చిన్న గొడవలతో మనస్పార్థం చెంది భర్త ఇంట్లో నుండి పారిపోయినట్లు అదృశ్యమైన వ్యక్తి భార్య ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. భార్య ఫిర్యాదు మేరకు, ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జా మహేష్ తెలిపిన వివరాల ప్రకారం, ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన అల్లం శాంత అతని భర్త అల్లం రాములు కూలి పని చేస్తూ జీవనం గడిపేవారు. ఆమె భర్త కాలు నొప్పి కావడంతో పనికి వెళ్లక ఇంట్లోనే ఉంటూ చిన్న చిన్న విషయాలకు గొడవలు జరుగుతుండేవి ఫిర్యాదురాలు తెలిపినట్లు ఎస్సై తెలిపారు. ఈనెల 12వ తేదీ ఒకటి 2025 నాడు సాయంత్రం అల్లం శాంతా భర్త రాములు రాత్రి పది గంటలకు అందరు తిని పడుకున్న తర్వాత, ఇంట్లో నుండి వెళ్లిపోయినట్లు, తెలిపారు. ఉదయం లేచి చూసేసరికి 13 01 2025 రోజు ఉదయం 8 గంటలకు చుట్టుపక్కల వెతికిన తమ చుట్టాలకు చరవాని ద్వారా సమాచారం అడగగా ఇక్కడికి రాలేదని చెప్పడంతో, తెలపడంతో అదృష్టమైన రాములు భార్య శాంత ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ మహేశ్ తెలిపారు. అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ మహేస్ తెలిపారు.

## ప్రజాపాలన వార్డు సభ కార్యక్రమంలో అసహనం వ్యక్తం చేసిన కౌన్సిలర్ పెండెం గణేష్

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని 31 వ వార్డు లో గల వాసవి కళ్యాణ భవనంలో బుధవారం జరిగిన ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమంలోస్థానిక మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ రాష్ట్రప్రభుత్వ పనితీరుపై తీవ్రంగా అసహనం వ్యక్తం చేశారు.గతంలో 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు,అనేకసార్లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అప్లికేషన్లుతీసుకుంటూ చివరికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా టిఆర్ఎస్ ప్రభుత్వంకాలయాపన చేసి ప్రజలను మోసం చేసింది అని,గత ప్రభుత్వం మాదిరిగానే ఏడాది పాలన గడుస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోకూడా ఒక్క రేషన్ కార్డు, ఒక పెన్షన్, ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా ఇప్పటివరకు ఇవ్వలేదని,ప్రజలకు చివరకు మొండి చేయి చూపిస్తుందా అని ప్రశ్నించారు. ప్రభుత్వ సంబంధిత పథకాలు ఏవి పొందాలన్నా రేషన్ కార్డ్ ప్రాథమికంగా అవసరం పడుతుంది, చిన్నపిల్లలకు ఆరోగ్య సమస్యల వల్ల ఆరోగ్యశ్రీ ఉపయోగించుకోవాలన్న రేషన్ కార్డ్ అడుగుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డు మొట్టమొదటిగా అందజేసి ,అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



# రియల్ వ్యాపారులు లేఅవుట్ ప్రకారం స్థలాలు విక్రయించాలి

**సూర్య జగిత్యాల**

రియల్ వ్యాపారులు లేఅవుట్ ప్రకారం స్థలాలు విక్రయించాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని 10,25,26,27,39 వార్డులలో 80 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. జగిత్యాల బీట్ బజార్ వేజ్, నాన్ వెజ్ మార్కెట్ లో 35 లక్షలతో మరుగుదొడ్లు,మిగులు పనులు పూర్తి కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజలు మాస్టర్ ప్లాన్,లెఔట్ లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దన్నారు. మున్సిపల్ అధికారులు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు అనుమతులు చేపట్టాలన్నారు.మార్కెట్



అభివృద్ధి పనులు ఎన్నికల కోడ్ వల్ల కొంత ఆలస్యం అయింది అన్నారు. నూకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల ను జగిత్యాల మున్సిపల్ లో కలపడం జరిగింది అని ముఖ్యమంత్రి విదేశీ పర్యటన పూర్తి కాగానే గెజిట్ కూడా వస్తుంది అని అన్నారు. జగిత్యాల ప్రజల అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా అన్నారు. జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు నిదులు మంజూరు చేయటం జరిగింది, రాబోయే రోజుల్లో ప్రతి వార్డుకు మరిన్ని నిధులు మంజూరు చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం, కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు భారతి రాజయ్య,ఆరుముళ్ళ నరసమ్మ (పవన్), రజీయుద్దిన్, అస్మా అంజుమ్ షకీల్,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,తాజుద్దీన్, ఏఈ శరన్, కౌన్సిలర్లు, నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన వివేకానంద విద్యార్థి

**సూర్య గంగాధర**



తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ 2025 ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించినట్లు వివేకానంద విద్యాలయం పాఠశాల కాస్పాండంట్ పి. లక్ష్మారెడ్డి తెలిపారు. ఈనెల 18 నుండి 20 వరకు కరీంనగర్ జిల్లాలోని డా.బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన టోర్నమెంట్ లో కరీంనగర్ జట్టు తరపున హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొని తమ పాఠశాలకు చెందిన ఏం సాయి చరణ్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన గోల్డ్ మెడల్ సాధించడంతో పాఠశాల డైరెక్టర్ అనంతరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఉషారాణి నర్సింగరావు,పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

## అల్ఫోర్స్ టైనీ టాట్స్ లో ఘనంగా క్రీడోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే క్రీడల పోటీల పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రణాళికలు రూపొందించాలని, దానికి తగిన వనరులను కల్పించినట్లయితే పలు క్రీడా పోటీలలో విజయాలు సాధించేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల నిర్వాహకులు వి. మల్లారెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించినటువంటి క్రీడోత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంచాల్సిన అవసరం ఎంతగానో ఉందని ఎదురవుతున్నటువంటి ఒత్తిడిని క్రీడలతో అధిగమించవచ్చని చెప్పారు.క్రీడల పోటిలలో భాగంగా విద్యార్థులకు పరుగు పందెం, ఫ్రాగ్ జంపింగ్, ఈటింగ్ చాలెంజ్, మ్యూజికల్ చైర్ చాక్లెట్ క్యాచింగ్ తదితర పోటీలను నిర్వహించడం జరిగిందని తెలుపుతూ చాలా ఉత్సాహంతో క్రీడా పోటీలలో పాల్గొన్నటువంటి విద్యార్థులందరికీ శుభాభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా తాతల దినోత్సవం

**సూర్య జగిత్యాల**



తాతలు కుటుంబాలకు, సమాజానికి మార్గదర్శకులని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో తాతల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు తాతలను జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా మనుమలు సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,సత్యనారాయణ ,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్, జి.రాజ్ గోపాల్ చారి, కరుణ, ఎం.డి.ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్,యాకూబ్ హుస్సేన్, నారాయణ,దేవేందర్ రావు,కుంటాల కిషన్ ,కండ్లే గంగాధర్ ,దుబ్బేశం,తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ సైకిళ్లు, కుట్టు మిషన్ల పంపిణీ చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇందుర్తి పాఠశాలలోని పేద విద్యార్థులకు సైకిళ్లను, పలువురు మహిళలకు కుట్టు మిషన్ లను బుధవారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముఖ్యంగా పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని ఉద్దేశంతో, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను గుర్తించి కరీంనగర్ క్లబ్ ఆధ్వర్యంలో ఐదుగురు విద్యార్థినీలకు సైకిళ్లను, అలాగే పదిమంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షులు గోరిట్యాల వెంకట కిషన్ ఈ సందర్భంగా తెలిపారు. ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పాక పవన కృష్ణ, మాజీ గవర్నర్ డీకే ఆనంద్ , రాజిరెడ్డి ,చిట్టి రామారావు మాజీ కార్పొరేటర్, జి ఆనంద్ కుమార్, పి .తిరుపతి ,ఆలిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఇందుర్తి పాఠశాల విద్యార్థుల కోసం అడిగిన వెంటనే సైకిళ్లను అందించిన రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు పాఠశాల ఉపాధ్యాయులు బి. ఓదెల్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజా పాలనలో దరఖాస్తుల వెల్లువ

**సూర్య జమ్మికుంట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పెద్ద సంఖ్యలో ప్రజలు దరఖాస్తులు సమర్పిస్తున్నారు 19వ వార్డులో ఏర్పాటు చేసిన సభలో ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు కోసం దరఖాస్తులు చేసుకున్నారు గత ప్రభుత్వ హయాంలో మీ సేవ కేంద్రాలలో పెట్టుకున్నటువంటి రేషన్ కార్డులో పేర్ల తొలగింపు పేర్ల నమోదు చేయుట వంటి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి చేపట్టినటువంటి కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు పేర్ల మార్పు చేర్పులు ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని తెలిపారు సోషల్ మీడియాలో ప్రభుత్వం మీద బురదజల్లే విధంగా వస్తున్నటువంటి వార్తలు ఎవరు పట్టించుకోవద్దు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు తప్పకుండా ఈ ప్రభుత్వం అందిస్తుందని అర్హులందరికీ అన్ని పథకాలు అందేలా చూస్తామని దేశిని స్వప్న కొటి తెలిపారు.కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శేఖర్ %డ% శ్రీకాంత్ ఆర్పీ జేరిపోతుల సృజన సిబ్బంది ఉద్యోగులు కోడెం రాజు దూడపాక స్వామి అంగన్వాడి టీచర్ స్వప్న కాంగ్రెస్ నాయకులు దేశిని శ్రీనివాస్ ఎండి సజ్జు ఉడత వెంకటేష్ ఆడెపు దేవరాజ్ ఎండి ఖలీల్ మంద సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని 54 మరియు 60 డివిజన్లలో ప్రజా పాలన డివిజన్ సభల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. సభల్లో స్వయంగా సుడా చైర్మన్ లబ్ది దారుల నుండి దరఖాస్తులు తీసుకొని వారి యొక్క అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులందరికి ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డులు ఇవ్వటమే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అధికారులు ప్రకటించిన లిస్టులో పేరు లేకపోతే రానట్టు కాదని మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న గాని వార్డు అధికారికి గాని మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాగాని మళ్లీ పరిశీలించి అర్హులందరికీ ఇవ్వడం జరుగుతుందని నరేందర్ రెడ్డి అన్నారు. పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా ఏముఖం పెట్టుకొని పని చేసే ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాలలో టిపిఎస్ తేజస్విని,వార్డు అధికారులు మోసిన్,శ్రీనివాస్,ఎండి తాజ్, కార్పొరేటర్లు ఇఫ్రాన్ తహర్,వాల రమణారావు,కలిమొద్దిన్,పెద్దిగారి తిరుపతి,అహ్మద్అలీ,రాజ్ కుమార్,ఆరిఫ్,కొట్టె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అలుగునూరు చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మేయర్ యాదగిరి సునీల్ రావు.

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన గొప్ప మేధావి అని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా బుధవారం రోజు నగరానికి ముఖద్వారం అయిన అలుగునూరు చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని పలువురు కార్పొరేటర్లు, అధికారులతో కలిసి ప్రారంభం చేశారు. ఆయన విగ్రహానికి మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు అధికారులు పూల మాలలు వేసి నివాళులు అర్పించి... ఆయనను స్మరించుకుంటూ నినాధాలు చేశారు. ఈ సంధర్బంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.... భారత దేశంలో ప్రభుత్వాలు పరిపాలన చేస్తూ... ప్రజలకు సేవలందిస్తునా న్నయంటే... దానికి ముఖ్యమైన వారు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అన్ని వర్గాల ప్రజలు ఈ రోజు సంతోషంగా జీవిస్తున్నారంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యంగం వల్లే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బోనాల శ్రీకాంత్, ఎదుల్ల రాజశేఖర్, ఐలేంధర్ యాదవ్, సుధగోని మాధవి కృష్ణ గౌడ్, కోల మాలతి సంపత్ రెడ్డి, స్థానిక నాయకులు మల్లారెడ్డి, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక దశలోనే టీబీ వ్యాధిని నిర్మూలించవచ్చు

**- డి.ఎం.%డ% హెచ్ ఓ అన్న ప్రసన్న**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రాథమిక దశలో టీబీ వ్యాధిని నిర్మూలించవచ్చని డిఎం%డ%హెచ్ఓ అన్న ప్రసన్న అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలో బుధవారం టిబి వ్యాధి నిర్మూలనలో భాగంగా నిక్షయ్ శివర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారి ప్రసూన హాజరై మాట్లాడుతూ ఎవరికైనా తరచూ జ్వరము, దగ్గు, ఆయాసము తదితర లక్షణాలు ఉంటే ప్రభుత్వాసుపత్రికి వచ్చి తెమడ పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. టీబి వ్యాధి అయితే ప్రభుత్వాసుపత్రిలోనే ఉచితంగానే టీబి నిర్మూలన మందులు అందజేయడం జరుగుతుంది అన్నారు. టీబీ వ్యాధి వచ్చినవారికి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో మందులు ఉన్నాయి అన్నారు. గతంలో టీబీ వచ్చిన వారు మందులు వాడడం వలన పూర్తిగా రోగం నయమైంది అన్నారు. ఈ వ్యాధి వస్తే ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా మందులు వాడాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో శ్రీనివాస్,పి. హెచ్ ఎన్. భాగ్యలక్ష్మి ,హెల్త్ సూపర్వైజర్ నీరజ, టీబి సూపర్వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎం సరిత, ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

